విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం : 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 22-04-2025 | సంపుటి : 11 | సంచిక : 92 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ఇంకొన్ని నెలల్లో భారత్ పర్యటన.. ఇంతలోనే పోప్ మరణం..



2016లో పోప్ ప్రాన్సిస్ మాట్లాడుతూ.. తాను ఇండియా వస్తానని అన్నారు. 2017లో ఆయన ఇండియాలో పర్యటించాల్సి ఉండింది. అయితే, అనుకోని కారణాల వల్ల ఆయన ఇండియాకు రాలేకపోయారు. చివరగా 1999 లో పోప్ జాన్ పాల్ 2 ఇండియాలో పర్యటించారు. అప్పటి నుంచి పోప్ ఇండియాకు రాలేదు. రోమన్ క్యాతలిక్ చర్చ్ పెద్ద పోప్ ప్రాన్సిస్ చనిపోయిన సంగతి తెలిసిందే. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన రోమ్‌లోని జెమెల్లీ ఆస్పత్రిలో చికిత్స పొంద ుతున్నారు. 88 ఏళ్ల వయసులో సోమవారం ఉదయం 7.35 గంటలకు కన్నుమూశారు. పోప్ మరణంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అభివృద్ధిపై పోప్ ప్రాన్సిస్‌కు ఉన్న కమిట్‌మెంట్ తనకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. భారత ప్రజలపై ఆయనకు ఉన్న అప్యాయత ఎన్నటికీ మరువలేనిదన్నారు. 1999లో పోప్ జాన్ పాల్ 2 ఇండియాలో పర్యటించారు. ఢిల్లీలోని ఓ చర్చిలో పాపల్ డాక్యుమెంట్ ఇవ్వడానికి ఆయన వచ్చారు. ఆ తర్వాత 2017లో పోప్ ప్రాన్సిస్ ఇండియాకు రావాల్సి ఉండింది. ఈ మేరకు చర్చలు కూడా జరిగాయి. అనుకోని కారణాల వల్ల అప్పుడు ఆయన ఇండియా రాలేకపోయారు. 2021లో ప్రధాని నరేంద్ర మోదీ వాటికన్ సిటీ వెళ్లారు. అక్కడ పోప్ ప్రాన్సిస్‌ను కలిశారు. ఇండియాలో పర్యటించాలని విజ్ఞప్తి కూడా చేశారు. పోప్ ప్రాన్సిస్ దీనికి సానుకూలంగా స్పందించారు. ఇండియాకు వస్తానని మాటిచ్చారు. 2026 మొదట్లో పోప్ ప్రాన్సిస్ ఇండియా పర్యటన ఉండింది. ఇంతలోనే ఆయన కన్నుమూశారు. రోమన్ క్యాతలిక్ చర్చి పెద్దలు ఇద్దరు మాత్రమే ఇండియాలో పర్యటించారు. 1964లో పోప్ పాల్ 6 ముంబైకి వచ్చారు. ఇంటరేనషనల్ యూచరిస్టిక్ కాంగ్రెస్‌లో పాల్గొన్నారు. ఆ తర్వాత పోప్ జాన్ పాల్ 2 1986లో చెన్నై వచ్చారు. చెన్నైతో పాటు ఇండియాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. పోప్ జాన్ పాల్ 2 మళ్లీ 1999లో ఇండి యా వచ్చారు. ఆ తర్వాత 1999 నుంచి ఇప్పటి వరకు పోప్ ఇండి యాకు రాలేదు. 2000 సంవ త్సరంలో అప్పటి భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వాటికల్ సిటీ వెళ్లారు. 2021లో ప్రధాని నరేంద్ర మోదీ పోప్ ప్రాన్సిస్‌ను కలిసి ఇండియాకు ఆహ్వానించారు.

# ప్రధాని మోదీ ఏపీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి మండలి భేటీ



అమరావతి: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏపీ రాజధాని అమరావతిలో మే2వ తేదీన పర్యటించనున్నారు. అమరావతిలో పలు అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మోదీ ఏపీ పర్యటన ఏర్పాట్లపై మంత్రివర్గ ఉప సంఘ సమావేశం ఇవాళ జరుగనుంది. మరికాసేపట్లో మంత్రులు సమావేశం కానున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలతో రావాల్సిందిగా అధికారులకు మంత్రులు ఆదేశించారు. విజయవాడ ఇరిగేషన్ క్యాంప్ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించనున్నారు. మంత్రులు పొంగూరు నారాయణ, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, సత్య కుమార్ యాదవ్ ఆయా శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రేపు(మంగళవారం) ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలువనున్నారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు విదేశాలకు వెళ్లిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఢిల్లీలో ముఖ్యమంత్రి అధికారిక నివాసం అయిన వన్ జన్ పథ్‌కు వెళ్లి బస చేస్తారు. 22వ తేదీ మంగళవారం ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను చంద్రబాబు కలుస్తారు. ఏపీకి సంబంధించిన పలు అంశాలు, ప్రాజెక్టులపై వారితో చర్చిస్తారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు, జలవనరుల శాఖామంత్రి, న్యాయ శాఖా మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ అయ్యే అవకాశం ఉంది.

# 10వ తరగతి పరీక్ష ఫలితాలు.. విడుదల ఎప్పుడంటే..

విజయవాడ, ఏప్రిల్ 21: పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 23వ తేదీన ఈ పరీక్ష ఫలితాలు విడుదల చేస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు వెల్లడించారు. సోమవారం విజయవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అధికారిక వెబ్ సైట్, వాట్సాప్ (మన మిత్ర), లీప్ యాప్‌లలో ఫలితాలు చూసుకోవచ్చని వివరించారు. మార్చి 2025, ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల ఫలితాలు, ఓపెన్ స్కూల్ పదో తరగతితోపాటు ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేస్తామని చెప్పారు. ఆ రోజు ఉదయం 10.00 గంటలకు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఫలితాలను అధికారిక వెబ్ సైట్లు, 'మన మిత్ర'(వాట్సాప్), ఒఇంఖ మొబైల్ యాప్‌లలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఇక అభ్యర్థులు ఫలితాలను వాట్సాప్‌లో 9552300009 నంబర్‌కు "ఊతి" అని మెసేజ్ పంపి, విద్యా సేవలను ఎంచుకుని, ఆపై ూూఅ పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఎంచుకుని..వారి రోల్ నంబర్‌ను నమోదు చేయడం ద్వారా వారి ఫలితాల ఖఆఈ కాపీని పొందవచ్చు. అలానే సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాల లాగిన్‌ల ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. ఒఇంఖ మొబైల్ యాప్ ఉపాధ్యాయులు, విద్యార్థుల లాగిన్‌ల ద్వారా కూడా ఫలితాలు పొందే సౌలభ్యం కలిగించినట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహించింది. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 6,19,275 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఇంగ్లిష్ మీడియంలో 5,64,064 మంది, తెలుగు మీడియంలో 51,069 మంది పరీక్షలు రాశారు. ఈ పరీక్షలకు హాజరయ్యేందుకు 6,49,884 మంది విద్యార్థులు ఫీజుకట్టారు. కానీ వారిలో 6,19,275 మంది పరీక్షలు రాశారు. ఈ పదో తరగతి పబ్లిక్ పరీక్ష పత్రాల మూల్యాంకనం మొత్తం 26 జిల్లాల్లో ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభమై.. ఏప్రిల్ 9వ తేదీతో ముగిసింది. ఇక మార్కులను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసే ప్రక్రియ కూడా ముగిసింది. దీంతో ఫలితాల విడుదలకు ప్రభుత్వ రంగం సిద్ధం చేసింది.

# శక్తి యాప్‌తో మహిళలకు మరింత భద్రత..

విజయవాడ,ఏప్రిల్21: మహిళా భద్రతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో 'శక్తి' యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని 1930 టోల్ ఫ్రీతో సైబర్‌నేరాలకు అడ్డుకట్ట వేసి నేరాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. మహిళల భద్రత కొరకు రూపొందించిన శక్తి యాప్, సైబర్ నేరాల నివారణకు అందుబాటులోకి తీసుకువచ్చిన 1930 టోల్ ఫ్రీ నెంబర్ అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మహిళల రక్షణ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ శక్తి యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. శక్తి యాప్ సహాయంతో మహిళలు అత్యవసర పరిస్థితుల్లో ఒక్క క్లిక్‌తో పోలీస్‌ల సహాయం కోరవచ్చునని మహిళల జోలికొచ్చే వారికి తగిన బుద్ధి చెపేందుకు శక్తి యాప్ ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. ఏపీ పోలీస్ డిపార్ట్‌మెంట్ దీనికి భద్రతాపరమైన ఫీచర్లను జోడించి రూపొందించిన శక్తి యాప్ మహిళలకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ యాప్ లో వన్ టచ్ బటన్ క్లిక్ చేస్తే పోలీసులు వెంటనే అప్రమత్తమై సంబంధిత ప్రదేశాన్ని గుర్తించి అక్కడికి చేరుకుంటారన్నారు. దీనిలో లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లొకేషన్ ద్వారా ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్ కు పంపబడుతుంది. తద్వారా పోలీసు అధికారులు తక్షణమే స్పందిస్తారన్నారు. యాప్‌లో ఫిర్యాదుల నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్ట్ చేయడం, అక్రమ కార్యకలాపాల గురించి రిపోర్టు చేయడం, పోలీసు అధికారుల వివరాలు, వారి మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, భద్రతతో కూడి ప్రయాణం, అత్యవసర కాంట్రాక్ట్ నంబర్స్ వంటి అత్యాధునిక ఫీచర్స్‌ను ఈ యాప్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. శక్తి యాప్‌ను మొబైల్ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకునేలా మహిళలను చైతన్యవంతులు చేయాలని సూచించారు.


సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. సైబర్ నేరగాళ్లు అనేక ఆశ చూపి డబ్బులు కోసం వల వేస్తారన్నారు. డిజిటలైజేషన్ యుగంలో ఆన్లైన్ బ్యాంకింగ్ అవసరాలతో పాటు సైబర్ మోసాల ముప్పు కూడా పెరిగింది అన్నారు. సైబర్ మోసానికి గురైనట్లు భావిస్తే 1930 నెంబర్ కు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరు బ్యాంక్ ఖాతాలో నుంచి అయినా డిజిటల్ వాలెట్లు క్రెడిట్ డెబిట్ కార్డుల ద్వారా మోసపూరితంగా నగదు బదిలీనట్లు తెలిస్తే హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయాలన్నారు. అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్లో మాట్లాడి, ఏదైనా స్కీం గురించి వివరాలు అడిగిన వెంటనే మోసపోకుండా సైబర్ నేరగాళ్ల పన్నాగంగా గుర్తించి తక్షణమే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేసేలా ప్రజలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ డా. జి లక్ష్మీశ సూచించారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో డిఆర్‌వో యం. లక్ష్మీ నరసింహం, డిఆర్‌డిఏ పిడి ఎఎన్‌వి నాంచారరావు, సిసిఆర్‌బి సిఐ కెవి కృష్ణ కుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి. జ్యోతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలకు 1930 టోల్ ఫ్రీ తో అడ్డుకట్ట.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



# ఇస్రో ఖాతాలో మరో ఘనత..

## స్పేడెక్స్ రెండో డాకింగ్ ప్రక్రియ సక్సెస్..



న్యూఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో మరో కీలక ముందడుగు పడింది. తొలి ప్రయోగంలో అంతరిక్షంలోనే ఉపగ్రహాలను అనుసంధానం చేసిన శాస్త్రవేత్తలు.. రెండో డాకింగ్ ప్రక్రియను కూడా సక్సెస్‌ఫుల్ గా పూర్తి చేశారు. ఈ విషయాన్ని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. "ఉపగ్రహాల రెండవ డాకింగ్ విజయవంతంగా పూర్తయిందని తెలియజేయడానికి సంతోషంగా ఉంది" అని పేర్కొంటూ కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చీ వేదికగా ఇలా ట్వీట్ చేశారు."స్పేస్-బేస్డ్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ అ60 ద్వారా డిసెంబర్ 30, 2024న ప్రయోగించాం. ఈ మిషన్‌లో భాగంగా ఇస్రో శాస్త్రవేత్తలు జనవరి 16, 2025న అంతరిక్షంలో తొలిసారి ఉపగ్రహాలను విజయవంతంగా డాక్ చేసి సృష్టించారు. అనంతరం మార్చి 13, 2025న ఉదయం 9:20 గంటలకు అన్‌డాక్ చేశాం" అని ఎక్స్ పోస్ట్ ద్వారా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ మిషన్ కింద రాబోయే రెండు వారాల్లో మరిన్ని ప్రయోగాలు జరగనున్నట్లు వెల్లడించారు. మార్చి 13న, ఇస్రో తన ూజూజీఆవచీ మిషన్ లో భాగంగా స్పేస్ డీ-డాకింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మన దేశం సొంతంగా అంతరిక్ష నౌకలు డాక్ చేయడానికి వీలు కల్పించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు. భూమి నుంచి నావిగేషన్ చేయాల్సిన అవసరం లేకుండా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. చంద్రయాన్-4, 2035 కల్లా అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం, మానవ సహిత అంతరిక్ష మిషన్లు వంటి భవిష్యత్ ప్రాజెక్టులకు ఈ సాంకేతికత చాలా అవసరం.

# అసలును పోలిన నకిలీ నోట్లు

## అప్రమత్తం చేసిన కేంద్ర హోంశాఖ

న్యూఢిల్లీ,ఏప్రిల్21: దేశంలో దొంగనోట్ల చెలామణి కలకలం రేపుతోంది. దొంగనోట్ల తయారీ దారులు అత్యంత పకడబ్బందీగా ముద్రణ చేస్తునట్లు తెలుస్తోంది. నోట్ల రద్దు తరవాత వాటిని చాలవరకు కంట్రోల్ చేసినా, అడపాదడపా పట్టుబడుతూనే ఉన్నాయి. తాజాగా అత్యాధునిక టెక్నాలజీ వాడి తయారుచేసిన రూ.500 దొంగనోట్లు చెలామణిలోకి వచ్చినట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరికలు జారీ చేయడం మరింత కలకలం రేపింది. ప్రజలు వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఈ సమాచారాన్ని డీఆర్ఐ, ఎఫ్ఐయూ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీతో కూడా పంచుకొంది. ఆ దొంగనోట్ల ప్రింటింగ్, నాణ్యత చాలావరకు అసలు నోట్లులాగే ఉన్నట్లు వెల్లడించింది.

# రూ. 500 నోట్లపై కీలక అప్ డేట్: కేంద్రం వార్నింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: ప్రస్తుతం టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందింది. ఈ అభివృద్ధి చెందిన టెక్నాలజీని మానవాళి మంచికి వినియోగిస్తే మంచిదే. కానీ అదే దుర్వినియోగం అయితే మాత్రం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది. బ్యాంక్ అకౌంట్‌లో నగదు వేసి.. ఇంటికి తిరిగి వచ్చేసరికి.. సైబర్ నేరగాళ్ల తమ మాయోపాయంతో వాటిని కొట్టేస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో.. సరికొత్త టెక్నాలజీ వినియోగించి రూ.500 దొంగ నోట్లు చెలామణిలోకి వచ్చినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. వీటి విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించింది. ఈ దొంగ నోట్లు దాదాపుగా అసలు నోట్లను పోలి ఉన్నాయని వివరించింది. చాలా పరీక్షగా గమనిస్తేనే కానీ.. అసలు నోటుకు, నకిలీ నోటుకు తేడా తెలియని విధంగా ఉన్నాయని స్పష్టం చేసింది. అయితే ఈ దొంగ నోట్లకు, అసలు నోట్లకు మధ్య తేడాను చిన్న స్పెల్లింగ్ ఉందని.. దీనిని ఇట్టే గుర్తించ వచ్చని ప్రజలను సూచించింది. దీనిని గుర్తించడంలో ఇదే కీలకమని పేర్కొంది. కరెన్సీ నోట్లపై సాధారణంగా అని ఉంటుందని.. కానీ దానిలో అనే పదంలో ఇకి బదులుగా ం అని ఉంటుందని.. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు స్పష్టంగా పరిశీలించాలని ప్రజలకు సూచించింది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడించింది. వీటి విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని బ్యాంకులు, సంస్థలు, ఏజెన్సీలను సూచించామని వివరించింది. ఈ విషయంలో ప్రజలు, వ్యాపార సంస్థలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సూచించింది. ఇక ఈ సమాచారాన్ని డీఆర్ఐ, సీబీఐతోపాటు ఎన్ఐఏతో సైతం పంచుకున్నట్లు వివరించింది.

# సంపాదకీయం

మంగళవారం 22-04-2025

## టార్గెట్ సౌత్ సాధ్యమేనా

కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు అధికారంలోకి వచ్చి, దేశవ్యాప్తంగా తిరుగులేని విజయాలు సాధిస్తున్న బలమైన భారతీయ జనతా పార్టీ కి రాజకీయంగా దక్షిణ భారతంలో ఆశించిన స్థాయిలో పట్టు చిక్కడం లేదు. దానికి ఒక దశాబ్దంగా ఈ పార్టీ వేస్తున్న ఎత్తుగడలు, చేస్తున్న ప్రయోగాలు ఫలప్రదం కావ డం లేదు. 129 లోక్‌సభ స్థానాలు ఉన్న దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలలో బీజేపీ 29 లోక్ సభ స్థానాలకు మించి గెలువలేక పోయింది.లోకసభ ఎన్నికల సందర్భంగా మిషన్ దక్షిణాది వ్యూహంలో భాగంగా 50కి పైగా లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాలనే బీజేపీ ఆశలు నెరవేరక పోగా కేరళ, తమిళనాడులలో ఎన్ని ప్రయోగాలు చేసినా ఖాతానే తెరవలేదు. బలం ఉన్న కర్ణాటకలో గతం కంటే ఎనిమిది లోక్‌సభ స్థానా లు తగ్గితే, పొత్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు లోక్‌సభ స్థానాలలో గెలువగ లిగిందిఒక్క తెలంగాణలోనే గతం కంటే రెట్టింపు సంఖ్యలో 8 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించి, పరువు కాపాడు కోగలిగింది. నిధుల కేటాయింపులో మోదీ ప్రభుత్వం దక్షిణాదిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని, లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన ద్వారా దక్షిణాది ప్రాబల్యం దెబ్బ తీయాలని చూస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి.గత లోక్‌సభ ఎన్నికలలో సొంత బలంతో దక్షిణాదిలో ఎదగాలనే రాజకీయ వ్యూహం ఫలించలేదు. దీంతో దక్షిణాదిలో రాజకీయంగా బలపడటానికి, కాంగ్రెస్ దాని మిత్రపక్షాలను బలహీన వరచటానికి బీజేపీ తన రాజకీయ వ్యూహాలను మార్చుకుంటున్నట్లుగా కనిపిస్తుంది. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో జనసేన, తెలుగుదేశం పార్టీలతో చివరి నిమిషంలో, కర్ణాటకలో జేడీఎస్ తోనూ పొత్తు పెట్టుకోవటం బీజేపీకి రాజకీయంగా కలిసి వచ్చింది. కాబట్టి, దక్షణ భార తంపై రాజకీయంగా పట్టు సాధించాలన్నా, కాంగ్రెస్ దాని బలమైన మిత్రపక్షం డీఎంకేని బలహీన పరచాలన్నా 39 లోక్‌సభ స్థానా లు ఉన్న పెద్ద రాష్ట్రమైన తమిళనాడుపై పట్టు సాధించాల్సి ఉంటుంది.వ్యూహం లో భాగంగానే తన పాత మిత్రపక్షమైన అన్నా డీఎంకేతో మరొకసారి భారతీయ జనతా పార్టీ పొత్తుకి సిద్ధమైంది. ఇది రాజకీయ వర్గాలను ఆశ్చర్య పరిచిందనే చెప్పాలి. ద్రవిడ పార్టీల సహకారం లేకుండా తమిళనాడుపై పట్టు సాధించలేమని గత లోక్‌సభ ఎన్నికలు నిరూపించాయి. ఈ నేపథ్యంలో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్, వీసీకే, ఐయుఎంఎల్, వామపక్ష పార్టీల కూటమిని ఎదుర్కొని పాగా వేయాలంటే అన్నా డీఎంకేతో పొత్తు అనివార్యమని భావించారు.మేరకు అమిత్ షా తన రాజకీయ వ్యూహాలలో భాగంగా అనూహ్య నిర్ణయం తీసుకున్నారనే చెప్పాలి. 2026లో తమిళనాడులో జరగనున్న శాసనసభ ఎన్నికలలో డీఎంకేని ఓడించడం ద్వారా 2029 లోక్‌సభ ఎన్నికలలో తమిళనాడులో పట్టు సాధించాలనేది ఆ పార్టీ వ్యూహం వలె ఉన్నది. గత లోక్‌సభ ఎన్నికలలో 8 చిన్న పార్టీలతో పొత్తు పెట్టుకుని అన్నామలై లాంటి యంగ్ లీడర్‌తో పోరాటం చేసినా ఒక్క లోక్‌సభ స్థానాన్ని కూడా గెలువలేక పోయింది.లోక్‌సభలో ఐదవ అతిపెద్ద పార్టీగా ఉన్న డీఎంకేని, దక్షిణాది నుంచి కేంద్ర ప్రభుత్వం కంట్లో నలుసుగా మారిన ఎంకే స్టాలిన్‌ని దెబ్బ తీయటానికి షా రూ పొందించిన మంత్రాంగంగా పై పొత్తును భావిస్తున్నారు. జయలలిత మరణం తర్వాత అనేక సవాళ్లను ఎదుర్కొని మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి తమిళనాడులో అన్నా డీఎంకేని బలమైన పార్టీగా నిలుపగలిగారు.2024 లోక్‌సభ ఎన్నికలలో ఆ పార్టీ ఒంటరిగా 23 శాతం ఓట్లను సాధించింది కనుకే అన్నా డీఎంకే, బీజేపీ జత కడితే రెండు పార్టీల బలం 41 శాతం అవుతుంది. ఈ రకంగా డీఎంకే కూటమికి బలమైన ప్రత్యర్థిగా నిలబడవచ్చున్నది షా అంచనా. పన్నీరు సెల్వం, దినకరన్ లాంటి వాళ్ళని కూడా తమవైపుకు తిప్పుకొని డీఎంకేకి గట్టి పోటీ ఇవ్వాలనేది ఆయన వ్యూహంగా కనిపిస్తుంది.మరొకవైపు సినీ హీరో విజయ్ పార్టీ టీవీకే చీల్చే ఓట్లుకూడా తమిళనాడు రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయి. తమిళనాడులో షా ఎత్తుగడతో డీఎంకే, కాంగ్రెస్‌లు కొంత ఆత్మరక్షణలో పడినట్లుగానే కనిపిస్తున్నది. కర్ణాటకలో జేడీ(ఎస్)తో, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేనలతో, తమిళనాడులో అన్నా డీఎంకేతో ఆయా రాష్ట్రాలలో పాగా వేసి, ప్రత్యర్థి పార్టీల దూకుడుకు కళ్లెం వెయ్యడమే బీజేపీ 'ప్లాన్‌బి'గా కనిపిస్తున్నది. దక్షిణాదిలో బలం పెంచుకోవడానికి ఇక్కడి రాష్ట్రాల నుంచి బీజేపీకి కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎంపిక చేయాలన్నది ఆ పార్టీ వేస్తున్న మరొక ఎత్తుగడగా విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలోనూ తమిళనాడు నుంచి జానా కృష్ణమూర్తి, ఆంధ్రప్రదేశ్ నుంచి వెంకయ్య నాయుడు, తెలంగాణ నుంచి బంగారు లక్ష్మణ్ లాంటి వారు బీజేపీ జాతీయ అధ్యక్షులుగా పని చేశారు.తమిళనాడు నుంచి అన్నామలై, తెలంగాణ నుంచి కిషన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నుంచి పురంధరేశ్వరి బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి రేసులో వినపడుతున్న పేర్లు. ఆ పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారిని ఎంపిక చేయుటం ద్వారా తమది ఉత్తరాది పార్టీ మాత్రమే కాదు,దక్షిణాదికి కూడా ప్రాధాన్యం ఇస్తుందనే సంకేతం ప్రజలలోకి పంపాలనేది పార్టీ వ్యూహం అంతరార్థంగా కనిపిస్తున్నది. రాబోయే లోక్‌సభ ఎన్నికల నాటికి దక్షిణాదిలో బలపడటానికి ఏ ఒక్క చిన్న అవకాశాన్ని కూడా వదులుకోవడానికి భారతీయ జనతా పార్టీ ఇష్టపడటం లేదు. దేశంలో ఇప్పటికే బీజేపీ 16 రాష్ట్రాలలో, దాని మిత్రపక్షాలు ఆరు రాష్ట్రాలలో అధికారంలో ఉన్నాయి. 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో పార్టీ కొంత బలహీన పడినట్లుగా కనిపించినా లోక్‌సభ ఎన్నికల అనంతరం ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరిగితే, ఇప్పటికే అధికారంలో ఉన్న హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలలోనూ దానిని నిలబెట్టుకోవచ్చు.

# ఇండియాకు అమెరికా వైస్ ప్రెసిడెంట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21, తెలుగింటి అల్లుడు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబ సమేతంగా నాలుగు రోజుల పాటు భారతదేశంలో పర్యటించనున్నారు. అమెరికా ఉపాధ్యక్ష బాధ్యతలు చేపట్టిన జేడి వాన్స్.. తొలి భారత పర్యటనకు రానున్నారు. జేడీ వాన్స్ భార్య ఉషా వాన్స్, భారత సంతతికి చెందిన మొదటి అమెరికన్ సెకండ్ లేడీ కావడం విశేషం.భారత పర్యటనలో భాగంగా జేడి వాన్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమై, భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు, ఆర్థిక, వాణిజ్య ఒప్పందాలు, భౌగోళిక రాజకీయ అంశాలు, ఇండో-పసిఫిక్ భద్రత, ంఎ, డ్రోన్ టెక్నాలజీలపై చర్చలు జరపనున్నారు. భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కీలకమైనదిగా జేడి వాన్స్ భారత్ పర్యటనను భావిస్తున్నారు. వాణిజ్య ఒప్పందాలు, టారీఫ్‌లు, భౌగోళిక రాజకీయ అంశాలపై జరిగే చర్చలు రెండు దేశాల భవిష్యత్తు సహకారానికి దిశానిర్దేశం చేయనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.అమెరికా ఉపాధ్యక్షుడు జేడి వాన్స్ తన భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలు (ఇవాన్, వివేక్, మిరాబెల్)తో కలిసి నాలుగు రోజుల భారత పర్యటనకు రానున్నారు. ప్రధానమంత్రి నివాసంలో నరేంద్ర మోదీతో వాన్స్ సమావేశమవుతారు. ఇద్దరి మధ్య కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఈ సమావేశంలో 2030 నాటికి భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరగనున్నాయి. అమెరికా విధించిన టారీఫ్‌ల వ్యవహారంపై కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది. అనంతరం వాన్స్ కుటుంబానికి విందు ఇవ్వనున్నారు ప్రధాని మోదీ.భారత పర్యటనలో జేడీ వాన్స్ కుటుంబం ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సందర్శించనుంది.



ఏప్రిల్ 21న ఢిల్లీలోని అక్షర్‌ధామ్ స్వామి నారాయణ్ ఆలయం, స్థానిక మార్కెట్‌లనుసందర్శించనున్నారు. ఏప్రిల్ 22న రాజస్థాన్‌లోని జైపూర్‌లో అంబర్ ఫోర్ట్, హవా మహల్ వంటి చారిత్రక ప్రదేశాలను సందర్శించనున్నారు. ఏప్రిల్ 23న ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను సందర్శించనున్నారు. ఏప్రిల్ 24న ఉదయం 6:40 గంటలకు ఢిల్లీ నుండి అమెరికాకు తిరిగి ప్రయాణం కానున్నారు. మోదీ విందు తర్వాత, వాన్స్, అతని కుటుంబం జైపూర్‌కు బయలుదేరుతారు. జైపూర్‌లో రాంబాగ్ ప్యాలెస్ హెరిటేజ్ హోటల్‌లో బస చేయనుంది వాన్స్ కుటుంబం. మంగళవారం జైపూర్ లో వివిధ చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారు. జఔఇఖాఅూ ప్రపంచ వారసత్వ ప్రదేశంగా పిలువబడే అంబర్ ఫోర్ట్, హవా మహల్‌ను సందర్శిస్తారు. రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో మధ్యాహ్నం జరిగే సభలో జేడి వాన్స్ ప్రసంగిస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో దౌత్యవేత్తలు, విదేశాంగ విధాన నిపుణులు, భారత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొనే అవకాశం ఉంది. ట్రంప్ పరిపాలనలో భారత్-అమెరికా సంబంధాలపై ఆయన మాట్లాడే అవకాశం ఉంది.జైపూర్‌లో ఒక రోజు పర్యటన తర్వాత, వాన్స్ కుటుంబం బుధవారం ఆగ్రా తాజ్ మహల్ ను సందర్శిస్తారు. భారతీయ హస్తకళలు, కళాఖండాల ప్రదర్శనకు ప్రసిద్ధి చెందిన ఓపెన్-ఎయిర్ ఎంపోరియం అయిన శిల్పగ్రామ్‌ను కూడా పర్యటిస్తారు. అనంతరం తిరిగి జైపూర్ చేరుకుంటారు. ఏప్రిల్ 24న ఉదయం భారత్ పర్యటన ముగించుకుని అమెరికా బయలుదేరుతారు.భారత్ పర్యటనలో భాగంగా జేడీ వాన్స్ సతీమణి ఉషా వాన్స్ స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించే అంశంపై క్లారిటీ లేదు. ఇప్పటి వరకు ఉన్న షెడ్యూల్ ప్రకారం వాన్స్ కుటుంబం ఉత్తరాది రాష్ట్రాల్లో మాత్రమే పర్యటించే అవకాశం ఉంది. ఉషా వాన్స్ (ఉషా బాల చిలుకూరి వాన్స్), మొట్టమొదటి ఆసియా అమెరికన్, హిందూ అమెరికన్ ద్వితీయ మహిళగా చరిత్ర సృష్టించారు. ఉషా కాలిఫోర్నియాలోని శాన్ డియాగోలో తెలుగు భారతీయ వలస కుటుంబంలో జన్మించారు.ఉషా తల్లిదండ్రులు క్రిష్ చిలుకూరి, లక్ష్మి చిలుకూరి, ఇద్దరూ ప్రొఫెసర్లు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు. ఆమె పూర్వీకులు కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం సాయిపురం తూర్పు గోదావరి జిల్లా చాగల్లు మండలం మార్కొండపాడు గ్రామానికి చెందిన వారు. ఉషా వృత్తి పరంగా న్యాయవాది. ఉషా, జేడీ వాన్స్ యేల్ లా స్కూల్‌లో కలుసుకున్నారు. 2014లో కెంటకీలో హిందూ సంప్రదాయంలో మతాంతర వివాహం చేసుకున్నారు. జేడీ వాన్స్ క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తారు, అయితే ఉషా హిందూ మతాన్ని గౌరవిస్తారు. జేడి ఉషా దంపతులకు ముగ్గురు పిల్లలు. ఇవాన్, వివేక్, మిరాబెల్. 2024 అమెరికా ఎన్నికల్లో ఉషా జేడి వాన్స్ రాజకీయ ప్రచారంలో కీలక పాత్ర పోషించారు.

# ఏకగ్రీవం నిలుపుకుంటారా...

హైదరాబాద్, ఏప్రిల్ 21, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీలో 22ఏళ్లుగా మజ్లిస్ పార్టీ ఏఐఎంఐఎం పార్టీకే ఏకగ్రీవం. కానీ ఇప్పుడలా కుదరదంటూ బరిలోకి దిగింది భారతీయ జనతా పార్టీ. పాతబస్తీపై పట్టున్న మజ్లీస్‌కు వ్యతిరేకంగా బీజేపీ నిలబడింది. దీంతో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీ రసవత్తరంగా మారింది. దాదారు 22 ఏళ్ల తర్వాత ఏప్రిల్ 23వ తేదీన ఎన్నిక జరగనుంది.హైదరాబాద్ జిల్లా పరిధిలో జరిగే లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నిక కావడంతో బలాబలాలను పరిగణలోకి తీసుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను నిలబట్టలేదు. మెజారిటీ మెంబర్స్ ఉన్న ఎంఐఎం అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం అనుకున్న తరుణంలో సెకెండ్ హయ్యేస్టే మెజారిటీ ఉన్న బీజేపీ బరిలో దిగడంతో ఎన్నికల ఓటింగ్ అనివార్యమైంది. ఎంఐఎం తరపున మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, బీజేపీ తరపున గౌతమ్ రావు అభ్యర్థులుగా పోటీ పడుతున్నారు.ఈ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు మొత్తం 112 ఓట్లు ఉండగా.. అందులో 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మజ్లిస్ పార్టీకి 40 మంది కార్పోరేటర్లు, 9 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో 49 ఓట్ల బలం ఉంది. బీజేపీకి 19 మంది కార్పొరేటర్లు 6 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి 25 మంది , బీఆర్ఎస్ కు 15+9 కలిపి 24. కాంగ్రెస్ 7+7 తో 14 సభ్యుల సంఖ్యాబలం ఉన్నాయి. ఎక్స్ అఫీషియో సభ్యుల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఇప్పటికే పోలింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకపోయినప్పటికీ, ఎంఐఎంకు మద్ధతు తెలుపుతుందని ఆ పార్టీ ఆశాభావంతో ఉంది. నామినేషన్ నాడే తమ గెలుపు లాంఛనం అంటూ ఎంఐఎం అభ్యర్థి ధీమా వ్యక్తం చేశారు.గెలుపు కోసం కావాల్సిన సరైన సంఖ్యాబలం లేకున్నా.. బల్దియాపై పట్టు బిగించేందు కాషాయనేతలు పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు కాంగ్రెస్, బీఆర్ఎస్ జట్టుగా ఎంఐఎంకు సహకరిస్తున్నాయని ప్రజలకు ప్రూవ్ చేయడం తమ లక్ష్యమని బీజేపీ నేతలు చెబుతున్నారు. మరోవైపు హైదరాబాద్ మహానగరంలో ఎంఐఎం ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలు బీజేపీ గెలుపును కోరుకుంటున్నారని, అందుకనుగుణంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పోరేటర్లు కూడా తమకు ఓటేస్తారని బీజేపీ అభ్యర్థి గౌతం రావు అంటున్నారు. జాతీయ వాదానికి, జాతీ విద్రోహులకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో డెఫినెట్ గా ఆయా పార్టీలను కాదని కార్పొరేటర్లు తనకు ఓటేస్తారని గౌతమ్ రావు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు ఏ ఎవైనా గెలుపోటములు లెక్కచేయకుండా పోటీ చేసే పార్టీ బీజేపీ అని..

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని ఆయన అన్నారు.హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కమలనాథులు.. గట్టిగానే కసరత్తు చేస్తున్నారు. పోలింగ్ నాటికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఝలక్ ఇచ్చేలా తమకు ఉన్న 25 ఓట్ల కంటే అదనంగా ఓట్లు సాధిస్తామని అంటున్నారు. మరోవైపు ఇతర పార్టీల కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలతో మాట్లాడి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ బీజేపీ పార్టీలోకి వస్తామన్న కార్పొరేటర్లకు పొలిటికల్ కేరీర్ గ్యారంటీ కూడా ఇస్తున్నట్లు సమాచారం. దీంతో చివరి క్షణం వరకు బీజేపీ ప్లాన్ ఎంతమేరకు వర్క్ అవుట్ అవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గాలిపటం విజయబావుట ఎగురవేస్తుందా.. లేక నిజంగానే ఏదైనా మిరాకిల్ జరిగి కమలం వికసిస్తుందా వేచి చూడాలి..!

# గూగుల్ లోనూ.. లే ఆఫ్స్, టార్గెట్




హైదరాబాద్, ఏప్రిల్ 21, టెక్ దిగ్గజం గూగుల్ భారతదేశంలో ఉద్యోగుల తొలగింపు (లేఆఫ్స్) ప్రక్రియకు సిద్ధమవుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. బెంగళూరు, హైదరాబాద్ కార్యాలయాల్లో ప్రధానంగా ప్రకటనలు, సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లో పనిచేసే ఉద్యోగులు ఈ ప్రభావాన్ని ఎదుర్కోనున్నారు. ఈ చర్యలు కంపెనీ యొక్క ప్రపంచవ్యాప్త పునర్వ్యవస్థీకరణ, నిర్వహణ సామర్థ్యం పెంపొందించే ప్రయత్నాల భాగంగా చూడవచ్చు. అయితే, ఇంజినీరింగ్ ఉద్యోగులకు సంబంధించి గూగుల్ కొంత సానుకూల విధానాన్ని అనుసరించనుంది. ఈ వార్తలు భారత టెక్ రంగంలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి.గూగుల్ భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్ కార్యాలయాల్లో ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను వచ్చే వారం నుంచి ప్రారంభించే అవకాశం ఉన్నట్లు బిజినెస్ స్టాండర్డ్‌నివేదిక అంచనా వేసింది. ప్రధానంగా ప్రకటనలు, సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లోని ఉద్యోగులు ఈ లేఆఫ్స్ ప్రభావాన్ని ఎదుర్కొనవచ్చు. గూగుల్ ఈ విషయంపై అధికారికంగా ధ్రువీకరించకపోయినప్పటికీ, కంపెనీ ఇటీవలి పునర్వ్యవస్థీకరణ చర్యలు ఈ నిర్ణయానికి నేపథ్యంగా ఉన్నాయి. గూగుల్ భారతదేశంలో సుమారు 10 వేల మంది ఉద్యోగులను కలిగి ఉందని అంచనా, ఇందులో గణనీయమైన సంఖ్య బెంగళూరు, హైదరాబాద్ కేంద్రాల్లో ఉన్నారు.యొక్క ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్‌విభాగంలో 2024లో జరిగిన పునర్వ్యవస్థీకరణలో భాగంగా, ఆండ్రాయిడ్, పిక్సెల్ స్మార్ట్‌ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్ వంటి కీలక ఉత్పత్తులను నిర్వహించే ఈ విభాగం నుంచి ప్రపంచవ్యాప్తంగా వందలాది మంది ఉద్యోగులు తొలగించబడ్డారు. ఈ విభాగం గూగుల్ ఆర్థిక ఆదాయంలో సింహభాగం సమకూర్చినప్పటికీ, మారుతున్న వ్యాపార ప్రాధాన్యతలకు అనుగుణంగా నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం, ఖర్చులను తగ్గించడం లక్ష్యంగా కంపెనీ ఈ చర్యలు చేపట్టింది. 2023లో గూగుల్ ప్రపంచవ్యాప్తంగా 12 వేల మంది ఉద్యోగులను తొలగించిన నేపథ్యంలో, ఈ తాజా లేఆఫ్స్ ఊహాగానాలు ఉద్యోగుల్లో ఆందోళనను రేకెత్తిస్తున్నాయి.భారతదేశంలో గూగుల్ ఇంజినీరింగ్ ఉద్యోగుల విషయంలో కొంత సానుకూల విధానాన్ని అనుసరించనుందని నివేదికలు సూచిస్తున్నాయి. బెంగళూరు, హైదరాబాద్ క్యాంపస్‌లలో టెక్నికల్ పొజిషన్లలో ఉన్న ఉద్యోగులను నేరుగా తొలగించడానికి బదులుగా, ఆదాయం సమకూర్చే ఇతర ప్రాజెక్టులకు బదిలీ చేసే అవకాశం ఉంది. గూగుల్ ఇండియా ఇంజినీరింగ్ బృందాలు కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ వంటి కీలక రంగాల్లో ముఖ్యమైన బాధ్యతలను నిర్వహిస్తాయి, ఇవి కంపెనీ యొక్క దీర్ఘకాల వృద్ధికి కేంద్రంగా ఉన్నాయి. ఈ సానుకూల విధానం టెక్ రంగంలో భారత ఉద్యోగుల విలువను సూచిస్తుంది.గూగుల్ గత కొన్ని సంవత్సరాలుగా అంతర్గత నిర్మాణంలో విస్తృత మార్పులు చేస్తోంది. 2024లో కంపెనీ తన ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ బృందాలను విలీనం చేసింది, దీనిలో ఆండ్రాయిడ్, క్రోమ్, పిక్సెల్ హార్డ్‌వేర్ విభాగాలు సమన్వయించబడ్డాయి. ఈ విలీనం తర్వాత, ఉద్యోగుల క్రమబద్ధీకరణలో భాగంగా కొందరిని తొలగించారు. జనవరి 2025లో, గూగుల్ తన ఉద్యోగులకు స్వచ్ఛంద విరమణ (వాలంటరీ సెపరేషన్) పథకాలను ప్రవేశపెట్టినట్లు ధ్రువీకరించింది, ఇందులో సెవరెన్స్ ప్యాకేజీలు, రీలొకేషన్ సపోర్ట్ వంటి ప్రోత్సాహకాలు అందించబడ్డాయి. ఈ చర్యలు కంపెనీ యొక్క ఖర్చు నియంత్రణ, వనరుల సమర్థవంతమైన వినియోగం కోసం ఉద్దేశించినవి.

## క్రాస్ ఓటింగ్ పైనే బీజేపీ ఆశలు

హైదరాబాద్, ఏప్రిల్ 21,హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ నిర్ణయించుకుంది. బీఆర్ఎస్ పార్టీకి సంఖ్యా బలం లేదు కాబట్టి బీఆర్ఎస్ నుండి అభ్యర్థిని నిలబెట్టలేదని ఆ పార్టీ నేత కేటీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ ఎవరికీ మద్దతివ్వదు.. ఎవరూ కూడా 24వ తేదీన ఓటు వేయకూడదని ప్రకటించారు. పోటీలో ఉన్న ఎంఐఎం, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటే.. ఎవరికీ మద్దతు ఇవ్వం, ఎవరికీ ఓటు వెయ్యమని ప్రకటించారు. విప్‌ను ధిక్కరించి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఓటు వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు దాదాపు ఏకపక్షంగానే జరగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో మొత్తం ఓట్లు 110 ఉన్నాయి. ఇందులో 81 మంది కార్పొరేటర్లు, 29 మంది ఎక్స్అఫిషియో సభ్యులు ఉన్నారు. 3 డివిజన్లు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికి ఎంఐఎం పార్టీ బలం 49 ఓట్లు. 1 ఎంపీ, 7 ఎమ్మెల్యేలు, 1 ఎమ్మెల్సీ, 40 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఆ పార్టీ అభ్యర్థి పోటీలో ఉన్నారు. గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలం 25 మాత్రమే. 3 రాజ్యసభ ఎంపీలు, 2 ఎమ్మె ల్సీలు, 5 ఎమ్మెల్యేలు, 15 మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీకి ఉన్నారు. బీజేపీ పార్టీ బలం 19 ఓట్లు. 1 ఎంపీ, 1 ఎమ్మెల్సీ, 19 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అయితే ఈ పార్టీ అభ్యర్థిని నిలబెట్టింది. దీంతో పోటీ అనివార్యమయింది. కాంగ్రెస్ పార్టీ బలం 14 ఓట్లు మాత్రమే. 1 రాజ్యసభ ఎంపీ, 4 ఎమ్మె ల్సీలు, 2 ఎమ్మెల్యేలు, 7 కార్పొరేటర్లు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మజ్లిస్ కు సపోర్టు చేయాలని నిర్ణయించింది. ఎంఐఎం పార్టీ 49 ఓట్లతో బలంగా ఉండటం..కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుండడంతో ఎంఐఎం పార్టీ విజయం దాదాపు ఖాయంగా కనిపిస్తుంది. గెలవడానికి అవకాశం లేకపోయినప్పటికీ చివరి క్షణంలో బీజేపీ అభ్యర్థిని నలిబెట్టింది. గెలిచే అవకాశం లేకపోతే ఎందుకు నిలబెడతామని ప్రశ్నిస్తున్నారు. సీరియస్ గానే ఆ పార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. అంతర్గతంగా ఏమైనా ఆకర్ష్ ఆపరేషన్ చేశారో లేదో .. ఓటింగ్ రోజున తేలే అవకాశం ఉంది. ఎలాంటి ప్రయత్నాలు లేకపోతే మాత్రం.. మజ్లిస్ అభ్యర్థి సులువుగా గెలవడం ఖాయంగా కనిపిస్తోంది. మాములుగా అయితే బీజేపీ కన్నా మజ్లిస్ తో బీఆర్ఎస్ కు అనుబంధం ఎక్కువ. అయితే బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక మజ్లిస్ కాంగ్రెస్ పార్టీకి దగ్గర అయింది. ఆ పార్టీకి ఓటు వేయకూడదని నిర్ణయించుకున్నారు.

## అటకెక్కిన ఫార్ములా కథ

హైదరాబాద్, ఏప్రిల్ 21,హైదరాబాద్ ఫార్ములా ఈ కార్ రేస్ కేసు తెలంగాణ రాజకీయల్లో సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కోట్ల రూపాయలను విదేశాలకు తరలించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ తో పాటు పలువురు ఐఏఎస్ అధికారులపై ఏసీబీ కేసు నమోదు చేసింది.కేటీఆర్ పేరును ఈఎఖీలో నమోదు చేయడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. తనపై ఏసీబీ నమోదు చేసిన ఈఎఖీను క్వాష్ చేయాలన్న కేటీఆర్ పిటీషన్ పై విచారణ జరిపిన హైకోర్టు విచారణకు హాజరవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. దీంతో ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. ఇదే వ్యవహారంలో ఈడీ సైతం కేసు నమోదు చేయటంతో ఈడీ ఎదుట విచారణకు కేటీఆర్ హాజరై సమాధానాలిచ్చారు.అయితే మరోసారి తనకు ఏసీబీ, ఈడీ నోటీసులు ఇచ్చేందుకు సిద్దమవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల కామెంట్స్ చేయడం ఆసక్తిరేపింది. బడ్జెట్ నుంచి అందరి దృష్టిని మరల్చేందుకు ఈ కేసులో తనను అరెస్ట్ చేసినా పూర్తయినా..ఇప్పటి వరకు కేటీఆర్ అనుమానం వ్యక్తం చేసినట్లుగా అలాంటిదేమి జరగలేదు. దీంతో రాష్ట్రంలో సంచలనం రేపిన ఈకార్ రేస్ కేసు పొలిటికల్ సర్కిల్స్ తో పాటు సామాన్య జనంలోను చర్చ జరుగుతోంది. నెల రోజుల క్రితమే ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు విచారణ తుది దశకు చేరుకుందని చెప్పిన ఏసీబీ అధికారులు ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారనే సందేహాలు తలెత్తుతున్నాయి.

# దానం...మాటిక్కడ...మనస్సు అక్కడ

హైదరాబాద్, ఏప్రిల్ 21, బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి దానం నాగేందర్ ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.. పార్లమెంట్ ఎన్నికలో సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అంత చేసినా పార్టీలో తగిన ప్రాధాన్యత దొరకడం లేదని తెగ ఫీలై పోతున్నారంట.. అందుకే ఏఐసీసీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ గాంధీభవన్ లో నిర్వహిస్తున్న సమీక్షా సమావేశాలకు సైతం దూరంగా ఉంటున్నారంట? దాంతో ఇప్పుడు మాజీ మంత్రి దానం రాజకీయ భవితవ్యంపై పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద చర్చ జరుగుతోందిప్పుడు. ఫైర్ బ్రాండ్‌గా పేరుంది.. అధికార పార్టీ లో ఉన్నా.. ప్రతిపక్ష లో ఉన్న ఆయన తీరే సెపరేటు.. ఏది రైట్ అనిపిస్తే అదే మాట్లాడుతారు? ఏది కరెక్ట్ అనిపిస్తే అదే చేస్తారు.. ఆ దూకుడుతోనే బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచినా.. ఓవర్‌నైట్ కాంగ్రెస్‌లోకి వచ్చేశారు .. కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్‌పై ఎంపీగా కూడా పోటీ చేశారు.. ఇంతకీ ఎవరి గురించి మాట్లుడుకుంటున్నామో మీకు ఇప్పటికే అర్థమైపోయి ఉంటుంది.. ఎస్ ఆయన ఎవరో కాదో ఖైరతాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దానం నాగేందర్. హైదరాబాద్‌లో దానం నాగేందర్ హవా మాములుగా ఉండేది కాదు. ఏ కార్యక్రమం చేపట్టినా? ఏం మాట్లాడినా? దానం మార్క్ కనబడుతుండేది.. అలాంటి దానం సడన్ గా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోవడం హాట్‌టాపిక్‌గా మారిందిప్పుడుగత ఎన్నికల్లో ఖైరాతాబాద్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్‌లోకి వచ్చేశారు. 2004లో టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచి అప్పుడు కాంగ్రెస్ పవర్‌లోకి రావడంతో పార్టీ మార్చేసిన చరిత్ర ఆయనది. తర్వాత కాంగ్రెస్‌లో ఉంటూ గులాబీ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ మార్చేశారు. అదే సీన్ మళ్లీ రిపీట్ చేసి మళ్లీ కాంగ్రెస్ పంచకు చేరారు. కాంగ్రెస్ బీ ఫామ్‌పై ఎంపీగా పోటీ చేస్తే అనర్హత పడుతుందని తెలిసినా సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు.గెలిస్తే ఓకే.. ఓడిపోయినా పార్టీలో పరపతి పెరిగి, అనుకున్నది సాధించుకోవచ్చని ఆయన లెక్కలు వేసుకున్నారంట. తీరే చూస్తే దానం నాగేందర్ ఏది అడిగినా పార్టీ పెద్దలు పెద్దగా పట్టించుకోవడం లేదంట. ఎలాంటి ప్రపోజల్స్ పెట్టినా పట్టించుకోవడం లేదట. దీర్ఘకాలం తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు హైదరాబాద్ సిటీ పరిధిలో మాత్రం ఎమ్మెల్యే లేరు. ఆ లెక్కలతో పార్టీలోకి వస్తే మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఇప్పుడు పట్టించుకోవడం లేదనే చర్చ దానం వర్గీయుల్లో నడుస్తోందిఆ క్రమంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా తీసుకొని హైడ్రాకి రూపకల్పన చేసింది. హైడ్రా పనితీరు పై దానం బహిరంగంగానే ఘాటుగా విమర్శలు చేశారు. పేద ప్రజల జోలికి వస్తే ఊరుకోబోమని? ఎమ్మెల్యేగా అది తన బాధ్యతంటూ పెద్ద పెద్ద డైలాగులు చెప్పారు. హైడ్రా విషయంలో దానం దూకుడు ప్రభుత్వానికి కొంత మైనస్ అయిందనే టాక్ ఉంది. దానికి తగ్గట్లే దానం వ్యాఖ్యల తర్వాత మరికొందరు హైడ్రాకు వ్యతిరేకంగా నోరు విప్పారు.ఆ నోటి దూకుడు వల్లే కాంగ్రెస్ పెద్దలు దానం నాగేందర్‌ను పట్టించుకోవడం మానేశారంట. ఒక దశలో దానం తిరిగి బీఆర్ఎస్ గూటికి వెళ్తారనే ప్రచారం కూడా రాజకీయ వర్గాలో వినిపించింది. అదలా ఉంటే సిటీలో విఐపీల కార్యక్రమం ఏది జరిగినా దానం నాగేందర్ నేనున్నానంటూ ముందుకొచ్చేస్తారు. హోర్డింగులు, ఫ్లెక్సీలతో తెగ హడావుడి చేస్తారు. పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి నానా పాట్లు పడతారు. దివంగత వైఎస్ హయాంలో మంత్రిగా పనిచేసినప్పటి నుంచి ఆయన హడావుడి అలాగే ఉండేది.అయితే తాజాగా ఏఐసిసి పిలుపు ఇచ్చిన కార్యక్రమానికి దానం నాగేందర్ దూరంగా ఉన్నారు. నేషనల్ హెరల్డ్ పత్రిక వివాదం కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ చార్జ్‌షీట్లో చేర్చింది. దానికి వ్యతిరేకంగా ఏఐసీసీ దేశ వ్యాప్తంగా ధర్నా, నిరసన కార్యక్రమాలకు పిలుపు ఇచ్చింది. అందులో భాగంగా హైదరాబాద్ లో ఈడీ కార్యాలయం ముందు తెలంగాణ కాంగ్రెస్ నేతలు పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఆ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి వక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ సహా మంత్రులు, ఎమ్మెల్యే లు పాల్గొన్నారు . కానీ దానం మాత్రం ఆ కార్యక్రమానికి డుమ్మా కొట్టారు.మరోవైపు మీనాక్షి నటరాజన్, మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో గాంధీభవన్లో పార్లమెంట్ సెగ్మెంట్ల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ సమావేశం కూడా జరిగింది ఈ సమావేశానికి కూడా దానం నాగేందర్ అటెండ్ అవ్వలేదు. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా దానం నాగేందర్ పోటీ చేశారు. ఈ సమావేశాలకు కాంటెస్టెడ్ అభ్యర్థులతో పాటు, ముఖ్యనాయకులు హాజరు కావాలని పార్టీ చెప్పింది కానీ అలాంటి కీలక సమావేశానికి సైతం దానం దూరంగా ఉన్నారు.దాంతో దానం నాగేందర్ వైఖరి కాంగ్రెస్‌లో హాట్ టిపిక్‌గా మారింది. దానం కిదర్ హై అన్న చర్చ నడుస్తోంది. ఏది ఏమైనా దానం నాగేందర్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారానికి మరింత బలం చేకుర్చిన్నట్లైంది.

# సరస్వతి పుష్కరాల కోసం యాప్

హైదరాబాద్, ఏప్రిల్ 21, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా సరస్వతి పుష్కరాలు జరగనున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది మే 15 నుంచి 26 వరకు ఈ పుష్కరాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం సంబంధిత శాఖలను ఆదేశించింది. పుష్కరాల ఏర్పాట్ల కోసం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ ఇప్పటికే రూ.25 కోట్లు మంజూరు చేసింది. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి పనులను సమర్థవంతంగా చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు.కాగా, తాజాగా సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ దేశంలోని భక్తులందరికీ పుష్కరాలకు చేరుకోవడానికి ఒక సమగ్ర గైడ్‌లా ఉపయోగపడుతుంది. హైదరాబాద్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ చేతుల మీదుగా ఆవిష్కరించబడిన ఈ యాప్ ఇప్పుడు వినియోగదారులకు అందుబాటులో ఉంది. ఈ యాప్‌లో సాధారణ స్నాన ఘాట్, సరస్వతీ ఘాట్ యొక్క స్థానం, ఆలయానికి చేరుకునే మార్గం, బస్ స్టాండ్ వంటి ప్రయాణ ప్రాంగణాలకు ఎలా వెళ్లాలి, వాహనాలు పార్క్ చేసే ప్రదేశాలు, మరియు వైద్య సహాయ కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి అనే వివరాలు పొందుపరచబడ్డాయి.అంతేకాకుండా, అన్నదాన కేంద్రాలు, ప్రసాదాల విక్రయ కౌంటర్లు, సామాన్లు భద్రపరుచుకునే ప్రదేశాల గురించిన సమాచారాన్ని కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. పుష్కరాలకు వచ్చే భక్తులు కాళేశ్వరం సమీపంలోని ఇతర ప్రసిద్ధ దేవాలయాలైన మేడారం, రామప్ప, మరియు లక్నవరం వంటి పర్యాటక ప్రదేశాల వివరాలను కూడా ఈ యాప్‌లో చూడవచ్చు. ఈ విధంగా, ఈ మొబైల్ అప్లికేషన్ పుష్కరాలకు వచ్చే భక్తులకు సమగ్రమైన సమాచారాన్ని ఒక్క క్లిక్‌తో అందిస్తూ వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేయనుందని అధికారులు తెలిపారు.

# గ్రూప్ 1 పరీక్షపై కాంగ్రెస్ ఇరకాటం

హైదరాబాద్, ఏప్రిల్ 21,తెలంగాణలో గ్రూప్-1 పరీక్షల వ్యవహారం వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. గతంలో బీఆర్ ఎస్ అధికారంలో ఉన్న సమయంలోను, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా గ్రూప్-1 వివాదం మాత్రం కంటిన్యూ అవుతూనే ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 2011లో గ్రూప్-1 పరీక్షలు సజావుగా జరిగి రిక్రూట్‌మెంట్ సైతం కంప్లీట్ అయింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత పోస్టుల భర్తీ కోసం ప్రయత్నాలు జరిగినా సక్సెస్ కాలేదు.బీఆర్ ఎస్ హయాంలో 2022లో గ్రూప్ వన్ కోసం మొదటిసారిగా నోటిఫికేషన్ ను విడుదల చేసింది పబ్లిక్ సర్వీస్ కమిషన్. షెడ్యూలు ప్రకారం నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు దాదాపు 2.80 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఆ తర్వాత పేపర్ లీకేజీ అయిందనే బాంబు లాంటి వార్త రావడంతో పలు స్థాయిల్లో దర్యాప్తు జరిగిన అనంతరం చివరకు పరీక్షలను రద్దు చేస్తున్నట్టు కమిషన్ ప్రకటించింది. రెండోసారి ప్రిలిమ్స్‌ను 2023 జూన్‌లో నిర్వహించింది. బయోమెట్రిక్ విషయంలో సరైన నిబంధన పాటించలేదని, ఓఎంఆర్ షీట్స్ పైన హాల్ టికెట్ నెంబర్ లేదనే కారణంతో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా కమిషన్ వైఫల్యం బట్టబయలైంది. దీంతో ఆ పరీక్షలు మరోసారి రద్దయ్యాయి.ఇలా బీఆర్ ఎస్ హయాంలో గ్రూప్-1 పరీక్ష పేపర్ లీక్ అయినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఈ అంశాన్ని రాజకీయ అస్త్రంగా వాడుకుందట. అప్పటి అధికార బీఆర్ఎస్ సర్కార్ ను ఇరుకునపెట్టేలా పెద్ద ఎత్తున ఆందోళనలు చేసింది. గ్రూప్-1 పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో బీఆర్ ఎస్ సర్కార్ పెద్దల హస్తం ఉందని కాంగ్రెస్ ఆరోపించింది. అయితే మరోసారి గ్రూప్-1 పరీక్ష నిర్వహించేందుకు బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రయత్నించినా విషయం కోర్టు పరిధిలోకి వెళ్లడం, అంతలోనే జరిగిన అసెంబ్లీ



ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడం జరిగింది.సీన్ కట్ చేస్తే..కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత కూడా గ్రూప్-1 వివాదాలు కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. 2024 అక్టోబర్ లో . టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21వేల, 75 మంది హాజరైతే..ఫలితాలు ప్రకటించే సమయానికి 21వేల, 85 మంది అభ్యర్థులు ఉన్నారని ప్రకటించడం వివాదాస్పదమైంది. మొత్తం 46 సెంటర్లు ఏర్పాటు చేస్తే 15 సెంటర్ల నుంచే మొత్తం టాపర్లు ఉండటం, మిగతా సెంటర్ల నుంచి ఒక్కరంటే ఒక్కరూ లేకపోవడంపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి.టాప్-500లో కోఠి మహిళా కాలేజీ సెంటర్‌లో రాసిన అభ్యర్థులే 75 మంది ఎంపికవ్వడంపై అనుమాలకు తావిచ్చింది. టాప్-100, టాప్-500లో ఒక్క తెలుగు మీడియం అభ్యర్థి కూడా లేరని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీజీపీఎస్సీ గ్రీవెన్స్‌సెల్‌ను వెయ్యి మంది ఆశ్రయిస్తే ఇప్పటి వరకు ఒక్కరికి కూడా సమాధానమివ్వలేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రూప్-1 అంశాన్ని ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ ఎస్ సీరియస్ గా తీసుకుందట. గతంలో తాము అధికారంలో ఉన్న సమయంలో తమ సర్కార్ ను టార్గెట్ చేసిన కాంగ్రెస్ ను ఇప్పుడు ఇరకాటంలో పెట్టాలని డిసైడ్ అయ్యిందట. అందుకే ఓ వైపు గ్రూప్-1 అభ్యర్థులకు మద్దతు ఇస్తూనే, మరోవైపు కోర్టుల్లో కేసులను కూడా దాఖలు చేస్తోంది బీఆర్ ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ ఆందోళనలకు కూడా సిద్ధమవుతోందన్న టాక్ విన్పిస్తోంది.అధికార కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు చెందిన వారికి దొడ్డిదారిన గ్రూప్-1 ఉద్యోగాలు ఇచ్చే కుట్ర జరిగిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో మొత్తం 21 ఉల్లంఘనలు జరిగాయని ఆరోపిస్తున్న బీఆర్ఎస్..కోర్టును ఆశ్రయించేందుకు రెడీ అవుతుందట. దీంతో ఇప్పుడు గ్రూప్-1 వ్యవహారమంతా ఇప్పుడు రాజకీయాల చుట్టే తిరుగుతోంది.

# రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

### మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల,ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు నాయకులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని,సభకు ప్రజలు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కొడిమ్యాల మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సోమవారం కొడిమ్యాల మండలం హిమ్మత్ రావు పేట గ్రామంలోని బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరణ చేసి మాట్లాడారు.మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందని విమర్శించారు.ఈ 16 నెలల కాలంలో రైతులు,కార్మికులు, సామాన్య ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు ఆనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నీ వర్గాలను మోసం చేసి బూటకపు మాటలతో అరాచక పాలన చేస్తున్నారని విమర్శలు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని, రాబోయే ఏ ఎన్నికైనా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.రజతోత్సవ సభకు బయలుదేరే ముందు గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలని, అనంతరం ప్రజలతో కలిసి సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ఏప్రిల్ 21, గూడు లేని నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడం కోసమే ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో లబ్ధిదారులు అవుదుర్తి కళాకిషన్,అవుదుర్తి కళ్యాణి ఎల్లయ్య,బాలగోని భాగ్యగంగయ్య,కనుకుంట్ల మహితరాజశేఖర్,గూడేపు లక్ష్మి రాజయ్య,తీగల మాధవిరాజశేఖర్,ఎలగందుల భాగ్య లు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సోమవారం కలెక్టర్ పమేల సత్పతి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా గంగాధర మండలం కురిక్యాల గ్రామాన్ని ఎంపిక చేసినట్లు, గ్రామంలో అర్హులైన వారికి 100% ఇండ్లను అందజేస్తామన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత ఆర్థిక సహాయం లక్ష రూపాయలు ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిచేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, ఎంపీడీవో రాము , పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

### శాతవాహనలో ఉర్దూ విభాగంలో ఆశ్రా తస్నీమ్ కి పరిశోధక పట్టా

కరీంనగర్‌శాతవాహన విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ కళలు, సామాజికశాస్త్ర కళాశాల లోని ఉర్దూ విభాగంలో డాక్టరేట్ డిగ్రీని పరిశోధక విద్యార్థిని ఆశ్రా తస్నీమ్ అందజేశారు. ఆమె పరిశోధన గ్రంథం హైదరాబాద్ మే కాథూన్ షోరా అజాదీ కే బాద్ మే ( హైదరాబాద్ లో కవయిత్రులు, స్వాతంత్రననతరనీ) అనే పరిశోదక అంశం తీసుకొని డా. నజిముద్దిన్ మునావర్ పర్యవేక్షణలో పరిశోదన చేసి మౌఖిక పరీక్షలో నిరూపించించిన గ్రందానికి డాక్టరేట్ డిగ్రీకి (పరిశోధక పట్టాకు) అర్హత సాధించినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా. డి.సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ డిగ్రీకి పర్యవేక్షణ వహించిన ఉర్దూ విభాగ బి ఓ ఎస్ ( సభాపతి, ఉర్దూ అధ్యయన మండలి) డా. నజిముద్దీన్ మునావర్ కు, విశ్వవిద్యాలయ ఉపకులపతికి,రిజిస్ట్రార్ కి, ఉర్దూ విభాగఆధిపతికి, కళాశాల ప్రాచార్యులకి, అధ్యాపకులకు పరిశోధక విద్యార్థిని కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముందుకు సాగని ముఖాముఖి

హైదరాబాద్ ఏప్రిల్ 21, గాంధీభవన్‌లో గతంలో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖీ' కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించాలని కాంగ్రెస్ శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నాయి. కొన్ని వారాలుగా ఈ కార్యక్రమం వాయిదా పడింది. దీంతో తమ సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలో తెలియక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల పథకం, పింఛన్‌లు, పలు ప్రభుత్వ పథకాలకు సంబంధించి తాము ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని అధికారులు పట్టించుకోవడం లేదని వారు పిసిసి అధ్యక్షుడి దృష్టికి తీసుకొచ్చినట్టుగా తెలిసింది. గతంలో 'మంత్రులతో ముఖాముఖీ' కార్యక్రమాన్ని గాంధీభవన్‌లో నిర్వహించినప్పుడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా భారీ సంఖ్యలో పాల్గొనే వారు. వారు సచివాలయం లోపలికి వెళ్లాలంటే కచ్చితంగా పాస్‌లు అవసరం కావడంతో గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖీ' కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరయ్యే వారు. ప్రస్తుతం అర్థంతరంగా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోతున్నారు. అసలు మంత్రుల షెడ్యూల్లో మార్పులు ఎందుకు వచ్చాయి? మళ్లీ గాంధీభవన్‌కు మంత్రుల వస్తారా? లేదా అన్న దానిపై పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రజా పాలనలో ప్రజల సమస్యలు తెలుసుకోవాలి, ప్రజలకు దగ్గర కావాలి, ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో వారానికి ఇద్దరు మంత్రులు గాంధీభవన్‌లో అందుబాటులో ఉండేలా కాంగ్రెస్ పార్టీ 'మంత్రులతో ముఖాముఖీ' షెడ్యూల్‌ను రూపొందించింది. ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కూడా సిఎంకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఇలా ఈ కార్యక్రమం కొన్ని వారాల పాటు విజయవంతంగా కొనసాగినా అర్థంతరంగా ప్రస్తుతం నిలిచిపోవడంపై కాంగ్రెస్ శ్రేణులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి.ప్రతి బుధవారం, శుక్రవారం గాంధీభవన్‌లో మంత్రులు అందుబాటులో ఉండేలా పిసిసి ఛీఫ్ ఈ షెడ్యూల్ ఖరారు చేశారు. దానికి తగ్గట్టుగానే ఆరంభంలో కొన్ని వారాలు (వారానికి) ఇద్దరు చొప్పున మంత్రులు వచ్చారు. వారు ప్రజల సమస్యలను విన్నారు. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. దీంతోపాటు సంబంధిత అధికారులు, అదేవిధంగా జిల్లా కలెక్టర్లతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఇలా కొన్ని వారాల పాటు విజయవంతంగా కొనసాగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి మొదట్లో వారానికి ఇద్దరు మంత్రులు వచ్చేవారు. ఆ తర్వాత వారానికి ఒకే మంత్రి వచ్చారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని అర్థంతరంగా ఆపివేశారు. మంత్రులు వచ్చినప్పుడు గాంధీభవన్‌కు పెద్ద ఎత్తున ప్రజలు చేరుకొని తమ ఇబ్బందులు చెప్పుకునేవారు. మంత్రులు సైతం వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవడంతో గాంధీభవన్‌కు వెళితే సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకం ప్రజల్లో ఏర్పడింది.ఈ నమ్మకం ప్రస్తుతం కోల్పోయామని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పేర్కొంటున్నారు.తీరా చూస్తే కొన్ని వారాల నుంచి మంత్రులు గాంధీభవన్‌కు రావడం లేదు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం మొదలుపెడితే కొద్ది కాలంగా మంత్రులు గాంధీభవన్‌కు రాకపోవడంపై ప్రజలు కూడా అటు వైపు రావడం మానేస్తున్నారు. ఇక సమస్యలు చెప్పుకుందామని సచివాలయానికి వెళితే తమ శాఖల పనుల మీద మంత్రులు బిజీగా ఉంటున్నారని, సచివాలయంల లోపలికి వెళ్లడం కూడా కష్టంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. కొన్ని సందర్భాల్లో మంత్రులు ఉన్నా మంత్రుల సిబ్బంది తమను కలవనీయకుండా అడ్డుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చొరవ తీసుకొని రెగ్యులర్‌గా ఈ కార్యక్రమం జరిగేలా చూడాలని ప్రజలు, కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రచ్చపల్లి యాదవ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### -అధ్యక్షులుగా సింగనవేన మల్లేష్ యాదవ్

మంథని,ఏప్రిల్ 21, మంథని మండలం రచ్చపల్లి గ్రామంలో యాదవ సంఘం నాయకులు సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడానికి తీర్మానించి ఎన్నికల అధికారిగా శివ ప్రసాద్ ను నియమించి ఆయన ఆధ్వర్యంలో 9 మంది సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా సింగనవేన మల్లేష్ యాదవ్,ఉపాధ్యక్షులుగా ఏదండ్ల సమ్మయ్య. ప్రధాన కార్యదర్శిగా అసరి నాగరాజు, డైరెక్టర్లుగా కనవేన కొమురయ్య,జగిరి సంజీవ్, కొడారి కుమార్, సింగనవేన ఓదెమ్మ, కన్నావేన రజిత,కనవేన రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు సింగనవేన మల్లేష్ యాదవ్ మాట్లాడుతు యాదవ్ సంఘ సభ్యుల కోసం ప్రభుత్వం నుండి ఏలాంటి ఉపాధి అవకాశాలు వచ్చిన సమన్వయంతో లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తానన్నారు. నాకు అవకాశం కల్పించిన మా యాదవ్ సంఘం నాయకులకు సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో రచ్చపల్లి యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో దోపిడి

### కత్తులతో బెదిరించి ఆరు తులాల బంగారం చోరి

రంగారెడ్డి ఏప్రిల్ 21, రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టపగలే దొంగలు బరితెగించారు. బండ్లగూడ జాగీర్ ఖదు కాలనీ లోని షాకేర్ అలీ అనే వ్యక్తి ఇంట్లోకి స్విఫ్ట్ కారులో వచ్చిన 5 మంది సభ్యుల దొంగల ముఠా ఇంట్లోకి చొరబడ్డారు. షాకేర్ అలీ,తబసుమ్ దంపతులను కత్తులతో బెదిరించి

బీరువాలో ఉన్న 6 తులాల బంగారం,20 తులాల వెండి,20 వేల రూపాయల నగదు రెండు సెల్ ఫోన్లు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన రాజేంద్రనగర్ పోలీసులు నిందితుల కోసం 5 బృందాలతో గాలిస్తున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నామన్నారు.

# ఏపీలో స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు

విజయవాడ. ఏప్రిల్ 21 రోడ్డుపై నడిచి వెళ్తున్నప్పుడూ లేదా వాహనాల్లో వెళ్తున్నప్పుడు రోడ్డుపక్కన వీధి వ్యాపారులను మనం గమనిస్తూనే ఉంటాం. తినుబండారాల దగ్గర నుంచి వస్తువుల వరకూ విక్రయిస్తూ ఉంటారు. పొట్టకూటి కోసం రహదారుల పక్కన, తోపుడు బండ్ల మీద చిరువ్యాపారులు.. తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఉంటారు. కూటి కోసం కోటి కష్టాలు అన్నట్లుగా వారి ఇబ్బందులు వారివి. అయితే వీధి వ్యాపారుల కారణంగా అప్పుడప్పుడూ రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతూ ఉంటుంది. ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుంటాయి. ఈ నేపథ్యంలో వారి జీవనోపాధి దెబ్బతీయకుండా.. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు అమలు చేస్తోంది.పట్టణాల్లో రద్దీ?ని నియంత్రించేందుకు, వీధి వ్యాపారులకు పరిశుభ్రమైన వ్యాపార పద్ధతులు అలవాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టును తీసుకువచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ 2013లో ఈ స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టును ప్రారంభించింది. స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు కింద వీధి వ్యాపారులకు కంటైనర్ షాపులు నిర్మించి ఇవ్వనున్నారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 200 కంటైనర్ షాపులు నిర్మించి వీధి వ్యాపారులకు అందించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే నెల్లూరు మైపాడు రోడ్డులో పైలట్ ప్రాజెక్టుగా స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఇప్పుడు శ్రీకాకుళంలోని కొత్తవంతెన రహదారిలోవీధి వ్యాపారులకు కంటైనర్లు నిర్మించి ఇవ్వనున్నారు.పట్టణాలు, నగరాల్లో రోడ్ల పక్కన ఆహార పదార్థాలు, వ్యాపారాలు చేసేవారికి స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు కింద కంటైనర్లు కేటాయిస్తారు. 18 ఏళ్లు పైబడి ఉండాలి. అలాగే స్థానిక సంస్థలో వివరాలు నమోదు చేసుకుని ఉండాలి. అర్హులకు స్ట్రీట్ వెండర్స్ కమిటీ ద్వారా అందరి సమక్షంలోనే ఈ కంటైనర్ దుకాణాలు కేటాయిస్తారు. ఒకే రకమైన ఆహార పదార్థాలు, ఉత్పతులు విక్రయించేవారికి వీటిని కేటాయిస్తారు. ఈ కంటైనర్ దుకాణాలలో అవసరమైన అన్నిరకాల మౌలిక సదుపాయాలు, రూఫ్ టాప్ సీలింగ్, సోలార్ విద్యుత్తు, ఉచిత వైఫై, అధునాతన ఫర్నీచర్ ఉంటాయి. అలాగే ఆహార పదార్థాల తయారీ, మార్కెటింగ్‌పైనా ప్రత్యేక శిక్షణ అందిస్తారు.

# వేగంగా గిరిజన వర్శిటీ పనులు

విజయనగరం. ఏప్రిల్ 21 కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణం పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా సహకరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయనగరం జిల్లా మెంటాడ మండలం కుంటినవలసలో గిరిజన యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోంది. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ.వీ. కట్టిమణి, డీన్ ప్రొఫెసర్ ఎం.శరత్ సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర గిరిజన యూనివర్సిటీ నిర్మాణ పనులు, తాజా పరిస్థితులపై వారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు.గిరిజన వర్సిటీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.800 కోట్లు కేటాయించింది. అందులో ఇదివరకే రూ.340 కోట్ల నిధులు విడుదల అయ్యాయి. మొత్తం 561 ఎకరాల గిరిజన యూనివర్సిటీ ప్రాంగణంలో అడ్మిన్ బిల్డింగ్‌తో పాటు వసతి భవనాలు, అకడమిక్ బ్లాక్స్ నిర్మాణం జరుగుతోంది. ఈ పనులు వేగవంతం చేయాలని వీసికి సీఎం చంద్రబాబు సూచించారు. ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. నిర్మాణాల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వ పరంగా పూర్తిగా సహకరిస్తామని చంద్రబాబు వర్సిటీ వీసీకి చెప్పారు. యూనివర్సిటీకి తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, అప్రోచ్ రోడ్ పనులను త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వేగంగా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. వర్సిటీకి 2 కిలోమీటర్ల మేర అప్రోచ్ రోడ్ పనులు పూర్తి చేయాలని వీసి చెప్పగా... ఆ పనులు వెంటనే ప్రారంభిస్తామని చంద్రబాబు అన్నారు. 100 మంది టీచింగ్ స్టాఫ్ అవసరం కాగా, ప్రస్తుతం కేవలం 18 మంది మాత్రమే ఉన్నారని అధికారులు తెలిపారు. సిబ్బందిని మరింత పెంచాల్సిందిగా కోరుతూ ప్రధాని మోదీకి లేఖ రాస్తానన్నారు సీఎం చంద్రబాబు. మే నెలలో నిర్వహించే యూనివర్సిటీ స్నాతకోత్సవానికి రావాల్సిందిగా కోరుతూ ప్రధాని మోదీకికి లేఖ రాస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు అయింది. అప్పటి నుంచి అద్దె భవనాల్లో విద్యార్థులకు క్లాసులు నిర్వహిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం వర్సిటీ నిర్మాణ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల ఏదీ ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వర్సిటీ నిర్మాణంపై మరోసారి దృష్టిసారించింది. ప్రస్తుతం 600 మంది విద్యార్థులు వివిధ కోర్సులు చదువుతుండగా.. సొంత భవనాలు పూర్తయితే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుంది. ఉద్యోగం సాధించేలా, నైపుణ్యం పెంచేలా బోధన ఉండేలా చూడాలని సీఎం చంద్రబాబు గిరిజన యూనివర్సిటీ అధికారులను కోరారు. ప్రస్తుత సమాజ అవసరాలకు అనుగుణంగా, ఉద్యోగాల సాధన దిశగా కోర్సులను అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# జూన్ 12 నాటికి 3 లక్షల గృహప్రవేశాలు

విజయవాడ, ఏప్రిల్ 21 ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి. గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించేందుకు ప్రభుత్వం అదనపు సాయం కూడా అందిస్తున్న విషయం తెలిసిందే.బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు సాయం అందిస్తున్నారు.

# ఎమ్మెల్సీ అనంతబాబుకు ఉచ్చు



కాకినాడ. ఏప్రిల్ 21 తన దగ్గర కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న దళిత కారు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం ను హత్య చేసి ఆపై డోర్ డెలివరీ చేసిన సంఘటన పై ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.. దీనిపై తమకు ఇంకా సరైన న్యాయం జరగలేదంటూ మృతుడి కుటుంబికులు ఎన్నికలకు ముందు చంద్రబాబును కలిసి విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిపై న్యాయ విచారణ చేపట్టి న్యాయం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ఏపీ ప్రభుత్వం ఈ సంఘటనపై న్యాయ విచారణకు ఆదేశించింది.. కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం రంపచోడవరంకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దగ్గర కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు.. చాలా కాలంగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం మానేశాడు.. ఇదిలా ఉంటే 2022 మే 19న ఇంటి నుంచి వెళ్లిన సుబ్రహ్మణ్యం తిరిగి రాలేదు. అయితే తెల్లవారు జామున ఓ కారులో గుర్తు తెలియని వ్యక్తి సుబ్రహ్మణ్యం మృతదేహం తీసుకొచ్చి వదిలి వెళ్లిపోయాడు. ఈ సంఘటన అప్పట్లో తీవ్ర సంచలనం రేకెత్తించింది. దళిత సంఘాలు పెద్ద ఎత్తున నిరసనకు దిగాయి.. అయితే వైసీపీ ప్రభుత్వం నిందితున్ని కాపాడుతోందని ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి.. ఈక్రమంలోనే అత్యంత దారుణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు పై కాకినాడ జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే అప్పట్లో పోలీసుల వైఖరిపై తీవ్రస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. ఎట్టకేలకు ఎమ్మెల్సీ అనంతబాబును అరెస్ట్‌చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు పోలీసులు.. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ అలియాస్ అనంత బాబు డోర్ డెలివరీ కేసులో న్యాయ విచారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ న్యాయ విచారణలో ప్రాసిక్యూషన్ కు సహాయం చేయడానికి ప్రత్యేక న్యాయవాదిగా ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్ మరియు మానవ హక్కుల రక్షణ కోసం సుదీర్ఘంగా పోరాటం చేస్తున్న ముప్పాళ్ళ సుబ్బారావును నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 538 ని విడుదల చేసింది. దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి ముప్పాళ్ళ సుబ్బారావు అండగా నిలిచారు. వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయస్థానాల్లో పోరాటం చేసేందుకు నేనున్నానంటూ నిలబడ్డారు. ముప్పాళ్ళ సుబ్బారావు మడమతిప్పని పోరాటం వల్ల ఎమ్మెల్సీ అనంత బాబుకు స్థానిక న్యాయస్థానాల్లో బెయిల్ లభించలేదు. చివరికి సుప్రీంకోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుతం అనంత బాబు బెయిల్ పై ఉన్నారు. దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితులు తప్పించుకునే విధంగా పోలీసులు చార్చిషీట్ రూపకల్పన చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.. హత్య సంఘటన అనంతరం 88 రోజులకు దాఖలు చేసిన చార్చిషీట్‌ను అప్పట్లో న్యాయ స్థానం తిరస్కరించింది. అందులో సాంకేతి ఆధారాలు, నిందితుల కదలికలు తదితర అంశాలు లేకుండా చార్జిషీట్‌లో లేకపోవడమే తిరస్కరణకు కారణమని బాధితుల తరపున వాదించిన న్యాయవాది సుబ్బారావు వెల్లడించారు. 2023 ఏ?రపిల్ 14న అనుబంధ చార్జిషీట్‌ను వేశారు. గడువులో దాఖలు చేయకుండా నిందితుడుకు బెయిల్ వచ్చేవిధంగా అప్పటి ఎస్పీ, డీఎస్పీ ఆలస్యం చేశారని విమర్శలున్నాయి.. అప్పట్లో తానే హత్యచేశానని విచారణలో ఎమ్మెల్సీ అనంతబాబు అంగీకరించినట్లు మీడియా సమావేశంలో ఎస్పీ వెల్లడించారు కూడా.. చార్చిషీట్ ఆలస్యం వల్లనే మధ్యంతర బెయిల్ వచ్చిందని దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. అయితే మృతుడి తల్లితండ్రులు నూకాలమ్మ, సత్యానారాయణలు మాత్రం మూడేళ్లుగా న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ కేసును రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాధితులకు న్యాయం జరిగేలా విచారణకు ఆదేశిస్తారని భావిస్తూ వచ్చారు. సరిగ్గా ఇప్పుడు అదే జరిగింది. ఈ కేసులో ప్రత్యేక కౌన్సిల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక న్యాయవాదిగా మంచి ట్రాక్ రికార్డు కలిగిన ముప్పాళ్ళ సుబ్బారావును ఈ కేసులో సహాయం చేయడానికి ప్రత్యేక న్యాయవాదిగా నియమించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఎమ్మెల్సీ అనంత బాబు కేసులో న్యాయం గెలుస్తుందన్న నమ్మకం ఇప్పుడు వీధి సుబ్రహ్మణ్యం కుటుంబంతో పాటు దళితుల్లోనూ కలుగుతోందంటున్నారు..

# కారుమూరి మెడకు 690 కోట్ల టీడీఆర్ స్కాం

ఏలూరు. ఏప్రిల్ 21 ఈ స్కాంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మొత్తం 754 కోట్ల రూపాయల విలువచేసే బాండ్లు జారీ చేస్తే అందులో దాదాపు 691 కోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఏలూరు జిల్లా వైసీపీ ఆత్మీయ సమావేశంలో ఆయన చేసిన హాట్ కామెంట్స్ ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. ఆయన చేసిన కామెంట్స్ కూటమి ప్రభుత్వంతో పాటు మళ్ళీ పాత కేసులను బయటకు తోడేలా చేసేయంటూ టాక్ విన్పిస్తోంది.ఇటీవల ఎంపీపీ ఎన్నికల సమయంలో టిడిపి నాయకులు చేసిన వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో వైసిపిపై దాడులు చేస్తే మళ్లీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గుంటూరు వరకు ఇంటి నుండి బయటకు లాగి కొడతామనీ, గుంటూరు తర్వాత నరికి చంపేస్తామని కారుమూరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీలో పెను దుమారాన్నే రేపుతున్నాయి. ఈ కామెంట్స్ పై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కూటమి నేతలంతా తీవ్రంగా స్పందించారు. తణుకు నియోజవర్గంలో కొందరు టిడిపి నాయకులు కారుమూరి వల్ల తమకు ప్రాణహాని ఉందంటూ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు కూడా చేశారు.ఎప్పుడు సైలెంట్ గా ఉండే కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సైతం కారుమూరి వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నరసాపురంలో జరిగిన సభలో మాట్లాడుతూ?రాజకీయ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్న హెచ్చరించిన వర్మ?ఆ తర్వాత పాలకొల్లు నియోజకవర్గంలో జరిగిన సభలో మాత్రం కారుమూరిపై అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. ఎన్డీఏ కూటమి పార్టీల కార్యకర్తల జోలికి వస్తే చేతులు, కాళ్లు నరికేస్తానంటూ కేంద్రమంత్రి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.ఎవరినైనా చంపడానికి చేతులు లేకుండా, నడవడానికి కాళ్లు లేకుండా చేస్తానంటూ కారుమూరిని హెచ్చరించారు. ౧ఆఖీ బాండ్ల స్కాంలో వందల కోట్లు అవినీతి చేసిన కారుమూరి నాగేశ్వరరావు త్వరలో జైలుకెళ్లడం ఖాయం అన్నారు. అయితే వర్మ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే ఇక కారుమూరి నాగేశ్వరరావు జైలుకి వెళ్లడం తప్పుదంటూ రకరకాల టాక్స్ పొలిటికల్ సర్కిల్స్ లో విన్పిస్తున్నాయి. నెక్స్ట్ లిస్టులో కారుమూరి పేరు ఉందంటూ ఇప్పుడు అంతా చర్చించుకుంటున్నారట.౧ఆఖీ బాండ్ల స్కాంలో వందల కోట్లు అవినీతికి కారుమూరి పాల్పడ్డారంటూ కేంద్ర మంత్రి వర్మ చేసిన కామెంట్లు ఇప్పుడు హాట్ టాపిగ్గా మారాయి. టీడీఆర్ బాండ్ల స్కాంలో అసలేం జరిగిందంటూ ఇప్పుడు అంతా ఆరా తీస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కారుమూరి..తన సొంత నియోజకవర్గమైన తణుకు పట్టణంలో అభివృద్ధి పేరుతో భారీ ఎత్తున సేకరించిన భూములపై ప్రస్తుత తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆరా తీస్తున్నారంట.తణుకు మున్సిపాలిటీలో టీడీఆర్ బాండ్ల స్కాంపై ఇప్పటికే ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. వాస్తవానికి 2014 నుండి 19 వరకు అప్పటి తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ తణుకు పట్టణ అభివృద్ధి కోసం 6వేల గజాలకు బాండ్లు ఇచ్చారు. అయితే 2019 నుండి 24 వరకు అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న కారుమూరి నాగేశ్వరరావు ఏకంగా 6 లక్షల గజాల వరకూ బాండ్లు ఇవ్వడంతో తీగలాగితే డొంక కదిలింది అన్నట్లు రాష్ట్రంలోనే భారీగా టీడీఆర్ బాండ్స్ స్కాం బయటపడేందుకు కారణమైందట.ఈ స్కాంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మొత్తం 754 కోట్ల రూపాయల విలువచేసే బాండ్లు జారీ చేస్తే అందులో దాదాపు 691 కోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఇప్పటికే ఏసీబీ విచారణ పూర్తయిందని..త్వరలోనే నివేదికను ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉందట. అయితే ఏసీబీ నివేదికలో కారుమూరి అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఆయన జైలుకెళ్లడం తప్పదనే చర్చ జరుగుతోంది. అయితే ఏసీబీ సమర్పించే నివేదికలో ఏముందనే దానిపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# కొరగాని కొయ్యగా ఆదినారాయణరెడ్డి

కడప, ఏప్రిల్ 21 జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వ్యవహార శైలి చర్చకు దారితీస్తోంది. గత కొద్దిరోజులుగా స్థానిక పరిశ్రమల యాజమాన్యాలకు, ఆయనకు మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో కొంతమంది నేతలతో సైతం ఆయన వివాదాలు పెట్టుకుంటున్నారు. మొన్న ఆ మధ్యన అనంతపురం జిల్లాకు చెందిన టిడిపి నేత జెసి ప్రభాకర్ రెడ్డి వర్గీయులతో వివాదం నడిచింది. అక్కడకు కొద్ది రోజుల తరువాత సొంత పార్టీ ఎంపీ సీఎం రమేష్ తో సైతం విభేదించారు ఆదినారాయణ రెడ్డి. ఇప్పుడు స్థానికంగా ఉన్న ఓ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తోందని ఆరోపిస్తున్నారు ఆదినారాయణ రెడ్డి. స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని చెబుతున్నారు. గత కొద్దిరోజులుగా ఆ ఫ్యాక్టరీ ఉత్పత్తులకు సంబంధించి ముడుసరుకుల రవాణాను ఆదినారాయణ రెడ్డి వర్గీయులు అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆదినారాయణ రెడ్డి ఈ విషయంపై స్పందించారు. తనది తప్పని తేలితే రాజకీయాలనుంచి వైదొలుగుతానని స్పష్టం చేశారు.కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ఉంది. అయితే ఆ కంపెనీలో స్థానికులకు అవకాశం ఇవ్వాలని ఆదినారాయణ రెడ్డి కోరుతున్నారు. అయితే ఇప్పటికే కంపెనీలో కాంట్రాక్ట్ పనులకు సంబంధించి గడువు ఉంది. కానీ దానితో సంబంధం లేకుండా తన వర్గీయులకు పనులు కేటాయించాల్సిందేనని ఆయన తేల్చి చెబుతున్నారు. సంబంధిత యాజమాన్యం పట్టించుకోకపోవడంతో ఆదినారాయణ రెడ్డి వర్గీయులు ఫ్యాక్టరీ ఉత్పత్తులు, ముడి సరుకుల రవాణాను అడ్డుకుంటున్నారన్నది ఒక ప్రచారం. ఇదే విషయంపై సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో పాటు మీడియాకు సమాచారం ఇచ్చింది. అలా వెలుగులోకి వచ్చింది ఆ వివాదం. దీనిపై ఆదినారాయణ రెడ్డి స్పందిస్తూ త్వరలో చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.కొద్ది రోజులుగా ఆదినారాయణ రెడ్డివ్యవహారం కూటమికి తలనొప్పిగా మారింది. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఫ్యాక్టరీల యాజమాన్యాలపై జులుం ప్రదర్శిస్తున్నారంటూ ఆదినారాయణ రెడ్డి పై విమర్శలు ఉన్నాయి. సిమెంట్ ఫ్యాక్టరీలకు అవసరమైన ముడుసరుకు సరఫరా కాంట్రాక్టులతో పాటుగా అన్ని రకాల కాంట్రాక్టులు తన వారికే ఇవ్వాలనిఆదినారాయణరెడ్డిడిమాండ్ చేస్తున్నట్లుఆరోపణలువస్తున్నాయి. అయితే స్థానికుల తరుపున పోరాడుతున్నందునే తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆదినారాయణ రెడ్డి చెబుతున్నారు. తనది తప్పని తేలితే రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ ఆదినారాయణ రెడ్డి సంచలన ప్రకటన చేశారు.జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఎర్రగుంట్ల, చిలమకూరులో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యూనిట్లు ఉన్నాయి. ఇది గతంలో ఇండియా సిమెంట్స్ ఆధీనంలో ఉండేవి. గత ఏడాది నుంచి అల్ట్రాటెక్ యాజమాన్యం పరిధిలోకి వెళ్లాయి. అయితే ఈ యూనిట్లకు ఫ్లైయాష్, సున్నపురాయి సరఫరా జరగకుండా ఇటీవల ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు.

# బీసీ సభలో ఓసీ నాయకుడు హవా

విజయవాడ. ఏప్రిల్ 21 సజ్జల ఈజ్ బ్యాక్.. అవును కొంతకాలంగా అజ్ఞాతంలో ఉన్న సజ్జల ఇప్పుడు మీడియా ముందుకొచ్చారు. ఆయన కమ్ బ్యాక్ కోసం వైసీపీ ఏకంగా ఓ సభ పెట్టుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఆ సభ బీసీలది. మరి బీసీ సభలో ఓసీ నాయకుడు సజ్జల ఎందుకు అనే అనుమానం అందరికీ రావడం కామన్. సభ బీసీలది అయినా వైసీపీలో బీసీల తరపున మాట్లాడే నాయకులెవరూ లేరని కాబోలు సజ్జలని తెరపైకి తెచ్చారు. ఆయనతోనే ఉపన్యాసం ఇప్పించారు. వైసీపీ బీసీల పార్టీ అని చెబుతూ.. బీసీలకు పెద్దగా మాట్లాడే ఛాన్స్ ఇవ్వకుండా సజ్జలే లీడ్ తీసుకోవడం ఇక్కడ విశేషం. దీంతో టీడీపీ నేతలు ఓ రేంజ్ లో ట్రోలింగ్ మొదలు పెట్టారు. వైసీపీలో బీసీ నేతల పరిస్థితి ఏంటో ఈ సభతోనే అర్థమైపోయిందని అంటున్నారు టీడీపీ నేతలు.ఇటీవల కొంతకాలంగా సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కార్యక్రమాల్లో కనపడ్డంలేదు. సహజంగా జగన్ ఎక్కడుంటే ఆయన కూడా అక్కడ ఉండాలి. కానీ ఆయన లేకుండానే జగన్ నాలుగైదు సార్లు జనంలోకి వచ్చారు. పార్టీ ఆఫీస్ లో కూడా మీటింగ్ లు జరిగాయి. సజ్జల లేకపోవడంతో చాలామందికి చాలా అనుమానాలొచ్చాయి కానీ, ఆయన ఇప్పుడు సడన్ ఎంట్రీ ఇవ్వడం విశేషం. ఇటీవల పొలిటికల్ అఫైర్స్ కమిటీ నాయకత్వం కూడా సజ్జలకే జగన్ అప్పగించడం మరో విశేషం. దీంతో జగన్ వద్ద ఆయన ప్రయారిటీ ఏమాత్రం తగ్గలేదని రుజువైంది.అధికారంలో ఉన్నప్పుడు సకల శాఖల మంత్రి అనే అపవాదు మోశారు సజ్జల. పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామందికి ఆయన టార్గెట్ అయ్యారు. కొందరు బయటపడి మాట్లాడేశారు, మరికొందరు సైలెంట్ గా ఉన్నారు. ఇంకొందరు ఏకంగా పార్టీ నుంచి బయటకొచ్చేసి కోటరీ అంటూ కేకలు వేశారు, కానీ ఫలితం లేదు. జగన్ మాత్రం సజ్జలపై పూర్తి నమ్మకంతో ఉన్నారు. పార్టీ వ్యవహారాల్లో ఆయనకు పెద్దపీట వేశారు. ఇక తాజాగా బీసీ మీటింగ్ కూడా సజ్జల నేతృత్వంలోనే జరిగింది.వైసీపీ బీసీ సెల్ మీటింగ్ కి మాజీ మంత్రులు జోగి రమేష్, ధర్మాన కృష్ణదాస్, కారుమూరి నాగేశ్వరరావు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ యాదవ్ సహా అన్ని జిల్లాలనుంచి బీసీ నేతలు హాజరయ్యారు. అయితే కీలక ఉపన్యాయం మాత్రం సజ్జలదే. బీసీలంటే బ్యాక్ బోన్ క్యాస్ట్ అనే విషయాన్ని జగన్ నిరూపించారని అన్నారు సజ్జల. వైసీపీ నేతలు ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేయాలని, పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని సూచించారు. గతంలో కంటే మెరుగ్గా పూర్తిస్థాయి కమిటీలను ఈసారి నియమించుకుందామని అన్నారాయన. విశాఖలో బీసీ మహిళను మేయర్ పీఠం నుంచి తప్పించారని విమర్శించారు.అంతా బాగానే ఉంది కానీ సజ్జల రీఎంట్రీ కోసం బీసీ మీటింగ్ ని ఎంచుకోవడం హాస్యాస్పదం అంటున్నారు టీడీపీ నేతలు. బీసీ పార్టీ అంటే టీడీపీయేనని, బీసీలకు అవకాశాలిచ్చి, నేతలుగా ఎదిగే తోడ్పాటునిచ్చింది, ఇస్తోంది కూడా టీడీపీయేనని చెప్పారు. బీసీల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదని వారు కౌంటర్లిచ్చారు.

# గూడూరు సమీపం లో జాతీయ రహదారిపై ఆగివున్న లారీని వెనకనుండి ఢీ కొట్టిన మరో లారీ

తిరుపతి,సోమవారం తెల్లవారుజాము ఉదయం నాలుగున్నర గంటలకు జాతీయ రహదారి పై చిల్లకూరు జంక్షన్ కి దగ్గర్లో నెల్లూరు నుండి చెన్నై వైపు వెళ్లే మార్గంలో ఆగి ఉన్న లారీని వెనుక నుండి మరొక లారీ ఢీకొట్టింది. దాంతో, ఆగి ఉన్న లారీ రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది, ఈ ఘటన లో వెనక నుండి గుద్దిన లారీ డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని క్యాబిన్లో ఇరుక్కున్న డ్రైవర్ ని బయటకు తీసి గూడూరు గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. రోడ్డుపై బోల్తా పడిన లారీని పక్కకు జరిపి ట్రాఫిక్ పునరుద్ధరించారు.

# చెట్టును ఢీ కొన్న కారు..

### ఒకరు మృతి, ఆరుగురుకి గాయాలు

చిత్తూరు,చెట్టును కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. ఆరుగురికి గాయాలయ్యాయి. ఘటన రామకుప్పం మండలం జల్ది గాని పల్లె సమీపంలో జరిగింది. సోమవారం తెల్లవారి జామున మదనపల్లి వాసులు విహారయాత్ర ముగించుకుని తిరుగు ప్రయాణంలో ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడమే కారణంగా గుర్తించారు. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన ఆరుగురిని 108 లో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రామకుప్పం ఎస్సై మోహన్ ప్రమాద ఘటనపై విచారిస్తున్నారు.

# కమిలిన చర్మం కాంతివంతం





వేసవిలో ఎక్కువగా చర్మం కమిలిపోతుంటుంది. చాలామంది స్త్రీలు ముఖంపై చర్మం కమిలిపోయిందే అని బ్లీచింగ్ చేయించడం, లేదంటే వెంటనే ఇతర కాస్మొటిక్ ట్రీట్‌మెంట్స్‌ని వెతుక్కోవటం చేస్తుంటారు. వీటి వల్ల వెంటనే చర్మంలో మెరుగుదనం వచ్చినట్లు కనిపిస్తుంది. అయితే దీర్ఘకాలికంగా ఉండదు. అందుకే కాస్త సహనంతో ఎండ తాకిడికి గురైన చర్మాన్ని నేచురల్ హోమ్‌రెమెడీస్‌తో నయం చేయవచ్చు. చర్మకాంతికి అలొవెరా అలొవెరా చర్మకాంతికి అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఎండకు వాడిపోయిన చర్మానికి చక్కటి గ్లో తెస్తుంది. డైరెక్ట్‌గా అలొవెరా రసాన్ని మాయిశ్చరైజ్ చేస్తే ముఖంలో వెలుగు రావటంతో పాటు సున్నితత్వం వస్తుంది. అందానికి నిమ్మ ముఖ వర్చస్సు పెంచడంలో నిమ్మరసం అద్భుతంగా ఉపయోగపడుతుంది. ముఖంతో పాటు, సమస్య ఉన్న మిగిలిన ప్రాంతాల్లో నిమ్మకాయని సగానికి కట్ చేసి డైరెక్ట్‌గా చర్మంపై అప్లై చేసుకోవచ్చు. నిమ్మరసానికి కాస్త తేనె కలిపి పట్టించుకోవచ్చు. డ్రై అయిన తర్వాత నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ చేస్తుంటే స్కిన్ మెరిసిపోతుంది. చర్మ సౌందర్యానికి టమాట విరివిగా కూరల్లో వాడుకునే టమోటా చక్కటి బ్యూటీ ప్రోడక్ట్. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. సన్‌టాన్‌ని తొలగించటంలో టమోటా ముఖ్యపాత్ర పోషిస్తుంది. టమోటాని బాగా గుజ్జు చేసి దానికి ఒక టేబుల్ స్పూన్ పెరుగు, ఓట్స్ పిండి కలిపి మిక్స్ చేయాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి పది నిమిషాల తర్వాత నీళ్లతో వాష్ చేసుకోవాలి. ముఖంలో కాంతి వస్తుంది. దోసతో సొగసు శరీరానికి దోసకాయ చల్లదనాన్ని ఇస్తుంది. అందుకే దోసకాయ అంటే అందరికీ ఇష్టం. ఇక ఇందులో ఉండే విటమిన్'సి' చక్కటి మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుంది. దోస ఫేస్ ప్యాక్ చేయటం చాలా సులువు. ముందు దోసకాయని జ్యూస్‌లాగా చేసుకుని ఒక బౌల్‌లో తీసుకోవాలి. దీనికి తగినంత పరిమాణంలో నిమ్మరసం, రోజ్‌వాటర్ కలిపి మిక్స్ చేయాలి. ఈ ఫేస్‌ప్యాక్‌ని ముఖంతో పాటు కమిలిన చేతులకి అప్లై చేసుకోవాలి. అరగంట ఆగాక కడిగేసుకోవాలి. ఇలా ఓ నాలుగుసార్లు దోసకాయ ఫేస్‌ప్యాక్‌ని వాడితే మునుపటిలా స్కిన్‌లో గ్లో వస్తుంది. ఆందం పెంచే ఆలూ సూర్యకిరణాలకు దెబ్బతిన్న చర్మాన్ని మెరుగుపర్చడానికి ఆలూ పర్ఫెక్ట్. ఇందులో ఉండే 'సి' విటమిన్ మంచి బ్లీచింగ్ ఏజెంట్‌లాగా ఉపయోగపడుతుంది. తొలుత ఆలుగడ్డపై ఉండే తోలు ఒలిచిన తర్వాత మెత్తగా చూర్ణం చేయాలి. దీనికి తగినంత నిమ్మరసం కలిపి కమిలిన ప్రాంతంలో అప్లై చేసి అరగంట తర్వాత చన్నీళ్లతో శుభ్రపరచుకోవాలి. చక్కటి ఫలితం ఉంటుంది.

# పాలు..బహు మేలు!



భూమ్మీద పుట్టిన దాదాపు ప్రతి జీవరాశికి.. పాలె ప్రధాన.. ప్రథమ ఆహారం!మనిషి మాత్రమే.. అమ్మ పాలతో శరీర పటుత్వాన్ని సంపాదించి.. ఆ తర్వాత ఇతర జీవరాశుల పాల మీద ఆధారపడుతాడు..సంపూర్ణ పౌష్టికాహారంగా పేర్కొనే పాలను.. మనిషి విస్మరిస్తున్నాడని గణాంకాలు చెబుతున్నాయి.. అందుకే మళ్లీ పాల విశిష్ఠతను గుర్తు చేయడానికి.. ఎన్నో సంస్థలు పూనుకుంటున్నాయి.. జూన్ 1న ప్రపంచ పాల దినోత్సవంగా జరుపుతున్నాయి.. అందుకే ఏ పాలల్లో ఎంత ఆవశ్యకత ఉందో..ఏ పాలు మంచివో తెలిపే కథనం ఈ జంటకమ్మ. పాలు.. పాల ఉత్పత్తుల ద్వారా ఎంతో న్యూట్రీషనల్ వాల్యూస్‌ని మనం పొందుతున్నాం. అంతేకాదు.. పాల ఉత్పత్తి అనేది మిలియన్ డాలర్ల ఇండస్ట్రీగా కూడా చెప్పుకోవచ్చు. ఇంకా చెప్పాలంటే.. భారతదేశం పాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. ఒక్కో రోజుకు ఒక్కో ప్రత్యేకత ఉండాలనుకుంటున్నారు జనాలు. కనీసం ఆ రోజునైనా ఆ రోజు విశిష్టత ఉందని వాటి మీద గౌరవం పెంచుకుంటున్నారు. అందుకే ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ 2001లో ప్రపంచ పాల దినోత్సవాన్ని ప్రారంభించింది. గ్లోబల్ ఫుడ్‌గా పాలను చెప్పొచ్చు.. కాబట్టే దానికంటూ ఓ ప్రత్యేకమైన రోజు ఉండాలని జూన్ 1న ఈ రోజును ప్రపంచ వ్యాప్తంగా జరిపేలా చూస్తున్నాయి చాలా సంస్థలు. 2016 నుంచి ఎక్కువ సంఖ్యలో సెలెబ్రేషన్స్ జరుగుతున్నాయి. ఆ సంవత్సరం 40 దేశాలు ఈ సెలబ్రేషన్స్‌ని జరిపితే, 2017లో 80 దేశాలు, 2018లో 72 దేశాలు పాల దినోత్సవాన్ని ఘనంగా జరిపాయి. ఆ సమయంలో ఎన్నో ఈవెంట్స్‌తో పాటు పాల వల్ల జరిగే మంచి, చెడుల గురించి చర్చించారు. ఇక సోషల్ మీడియాలో రేజ్ ఏ గ్లాస్ హ్యాష్ ట్యాగ్‌తో దీనికి సంబంధించిన క్యాంపెయిన్ కూడా చేస్తున్నారు. యవ్వనానికి వచ్చేసరికి ఎముకల దృఢత్వం వచ్చేస్తుంది. అప్పుడు పాల అవసరం లేదనుకుంటారు. కానీ క్యాల్షియం, విటమిన్ డీ, ఇతర మినరల్స్ అవసరం ఎంతైనా ఉంటుంది. ఇవి ఎముకల పటుత్వాన్ని పెంచుతాయి కాబట్టి పాలు తాగాలి. మీ ఎముకలలో, పళ్లలో 99శాతం శరీర కాల్షియం ఉంటుంది. ఈ కాల్షియం ఎముకలకు సాంద్రత, బలాన్ని ఇస్తుంది. సుమారు పావు లీటరు పాలల్లో 300మి.గ్రా. కాల్షియం దాగి ఉంటుంది. ఆడవాళ్లకు రోజుకు సుమారు వెయ్యి మి.గ్రా. కాల్షియం అవసరం. కాకపోతే వయసును బట్టి కూడా ఇది మారుతుంది. 19 నుంచి 50 సంవత్సరాలున్న వారికి 1200 మి.గ్రా అవసరమవుతుంది. అదే మగవాళ్లకు ఇదే వయసు ఉన్నవాళ్లకు వెయ్యి మి.గ్రా. కాల్షియం అవసరం. అంటే.. కనీసం అందరూ మూడు నుంచి నాలుగు గ్లాసుల పాలు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ఆవు పాలు, గేదె పాలు చూడడానికి రెండూ ఒకేలా ఉంటాయి. కాకపోతే ఆవు పాలు చాలా లైట్‌గా ఉంటాయి. గేదె పాలు చాలా స్ట్రాంగ్‌గా ఉంటాయి. ఆవు పాలల్లో ఫ్యాట్ తక్కువ ఉంటే, గేదె పాలల్లో ఎక్కువ ఉంటుంది. ఆవు పాలు త్వరగా జీర్ణమవుతాయి. అందుకే వాటిని పిల్లలకు పట్టిస్తుంటారు. ఈ పాలల్లో 90 శాతం నీరే ఉంటుంది కాబట్టి దీంతో లభించే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. ఆవు పాలలో కాల్షియం, పాస్ఫరస్, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలూ తక్కువే. ఇక గేదె పాల విషయానికొస్తే.. దీంట్లో ప్రోటీన్లు ఎక్కువ. ఇతర మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి కాబట్టి అధిక బరువు ఉన్న వారు గేదె పాల జోలికి వెళ్లొద్దు. వాళ్లు ఆవు పాలను తాగడం బెటర్. సన్నగా ఉన్నవారు గేదె పాలు తాగవచ్చు. వ్యాయామం చేసే వాళ్లు కూడా గేదె పాలు తాగడం మంచిది. చిన్న పిల్లలు పాలు తాగితే మంచిదంటారు. నిజంగా కూడా మంచిదే. మరి పెద్ద పిల్లలు, పెద్ద వాళ్లు, ఆడవాళ్లను కూడా గ్లాసులకు గ్లాసు పాలు తాగుమని సలహాలు ఇచ్చేస్తుంటారు. కానీ మగవాళ్లను పాలు తాగమని పెద్దగా అడగరు. ఎందుకంటే ఇప్పుడు చెప్పే విషయం ముందుగానే అందరికీ తెలిసిపోయినట్టుంది. మగవాళ్లు ఎక్కువగా పాలు తీసుకుంటే ప్రొస్టేట్ క్యాన్సర్‌తో బాధపడాల్సిందేనని హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ వాళ్లు ప్రకటించేశారు. మామూలుగా కంటే కూడా 32 శాతం ఈ పాల వల్ల ప్రొస్టేట్ క్యాన్సర్ సంభవించే ప్రమాదం ఉందని చెబుతున్నారు డాక్టర్లు. ఒకవేళ అంతగా కాల్షియం అవసరం ఉంటే.. ఎంత మోతాదుకు మించకూడదో మీ ప్రత్యేక డాక్టర్ల సలహా తీసుకొని మరీ పాలు తాగాలంటున్నారు. కాబట్టి పాలు తాగే ముందు జర భద్రం. కొంతమందికి పాలు తాగితే ఎలర్జీ వస్తుంది. అలాంటి వాళ్లు కూడా పాలకు బదులు.. విటమిన్ డి లభించే ఇతర పదార్థాలను తీసుకోవడం మంచిది. గార్దభం పాలను చిన్నప్పుడు పోస్తుంటారు ఇప్పటికీ చాలా చోట్ల. దీనివల్ల ఎన్నో జబ్బులు నయమవుతాయని నమ్ముతారు. గాడిద పాల విశిష్టత గురించి మన కంటే చైనా వాడికి ఎక్కువ తెలుసు. గాడిదల కోసం పాకిస్తాన్ దగ్గర చేజాజిన రోజులు కూడా ఉన్నాయంటే అతిశయోక్తి కాదేమో! ఆస్తమా, దగ్గు, ఆయాసంలాంటి రోగాలకు ఈ పాలు మంచి ఔషధంలా పనిచేస్తాయి. తల్లిపాలు పడని పసికూనలకి కూడా ఈ పాలు బాగా పట్టించొచ్చని అంటుంటారు. సైంటిఫిక్‌గా కూడా ఈ పాలు ఎంతో మేలు అంటున్నారు. గాడిద పాలు చిక్కగా ఉన్నా.. ఇందులో 85శాతం నీళ్లు, ఐదున్నర శాతం కొవ్వులు ఉంటాయి. ఐరోపాల్లాంటి దేశాల్లో ఈ గాడిదను మన గంగిగోవులా పూజిస్తారు. మనదేశంలో గాడిద పాలకు గిరాకీ ఎక్కువ. అందుకే చిన్న జండూబామ్ సీసా పాలను 50 రూపాలయకు కొనుగోలు చేస్తున్నారంటే దీని డిమాండు అర్థం చేసుకోవచ్చు. మేక పాలల్లో ఎన్నో ఔషధ గుణాలున్నాయనేది మరచిపోవద్దు. ఈ రెండు పాల కన్నా మేక పాలు మరింత ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని వైద్యులు కూడా నిర్ధారించారు. ఈ పాలు త్వరగా జీర్ణమవుతాయి. దీంట్లో కొవ్వు శాతం కూడా చాలా తక్కువ ఉంటుంది. ఆవు పాల కంటే కూడా ఇందులో కాసిన్ అనే మిల్క్ ప్రోటీన్ తక్కువ ఉంటుంది. అందువల్ల ఈ పాలతో ఎలర్జీలు వచ్చే ప్రమాదం అయితే ఉండదు. మేక పాలల్లో విటమిన్ ఎ, విటమిన్ బి2, రిబోఫ్లెవిన్ పుష్కలంగా ఉంటాయి.

## అరకు అందాల వెనుక.. చేదు నిజాలు!

ఒక ప్రాంతం మీదనో, ఒక అంశం మీదనో మన అభిప్రాయాలు ఎల్లప్పుడూ ఒకేలా ఉండవు. ఆ అంశానికి సంబంధించిన భిన్న కోణాలు పరిచయం అయినప్పుడు మన అవగాహనలో కూడా మార్పొస్తుంది. మన చూసే ప్రకృతి అందాలు కూడా అంతే! ఒక కోణంలో చూస్తే- అందా ఆహ్లాదంగానే కనిపిస్తుంది. మరి ఆ అందం, ఆహ్లాదం అక్కడ నివసించే ప్రజల జీవితాల్లో ఉందా? అన్న కోణంలో చూస్తే- మరొక అభిప్రాయం కలుగుతుంది. మన రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతం గురించి, అక్కడి జనం జీవితాల గురించి ఓ ఔత్సాహిక పర్యాటకుడి దృష్టి కోణం మరొక పార్శ్వం ఈ కథనం... అరకు దగ్గరలోని గిరిజన గ్రామంలో ఉన్న మిత్రుడిని కలిసి, చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లేందుకు టూర్ ప్లాన్ చేసుకుందామనుకున్నా. అందులో భాగంగానే అరకు బస్సు దిగి, నేను వెళ్లాల్సిన గ్రామం కోసం ఇంకో బస్సు ఎక్కాను. కానీ, దిగాల్సిన చోట కాకుండా వేరేచోట దిగిపోయాను. అక్కడ నెట్వర్క్ లేకపోవడంతో నా మిత్రుడినే కాదు, ఎవ్వరినీ కాంటాక్ట్ చెయ్యలేకపోయాను. వేరే బస్సు కోసం దిగినచోట గంటన్నర ఎదురు చూశాను. గంటన్నర కాస్త నాలుగు గంటలు అయ్యింది. ఏ బస్సూ రాలేదు. అదే సమయంలో ఓ పెద్దాయన దగ్గరగా వచ్చి, 'ఏం బాబూ చాలా సేవటి నుంచి చూస్తున్నాను, ఇక్కడే ఉన్నావు?' అని అడిగాడు. జరిగిన విషయం చెప్పాను. 'ఈ రోజుకి ఇక బస్సు రాదు, నువ్వు దిగిందే ఆఖరి బస్సు. ఇప్పుడు ఎక్కడికీ వెళ్ళలేవులేగాని, ఈ రాత్రికి మా ఊరు రా..!' అన్నాడు. చేసేది లేక, సరే అని చెప్పి ఆయన వెనకే నడిచాను. కాలిబాటలో మూడు కిలోమీటర్లు వెళున్టాం. ఇంకా ఊరు రాలేదు. రోడ్డు కూడా కనబడలేదు. మొత్తం రాళ్ళ బాటే! 'ఇంకా ఎంత దూరం?' అని అడిగాను. ఇంకో ఆరు కిలోమీటర్లు వెళితే ఊరు వస్తుందని చెప్పాడు. ఆ మాట విని నాకు ఎక్కడ లేని నీరసం వచ్చేసింది. సిటీలో మోటార్ సైకిల్ పైన తిరగే నాకు ఒకేసారి ఇంతదూరం నడవడం అంటే ప్రాణం పోయినంత పనే మరి. ఇంకో మార్గం లేదు. నడుస్తూనే పెద్దాయనతో మాటలు కలిపాను. 'ఊరు వెళ్ళడానికి ఇంకో మార్గం కానీ, ఆటోగానీ లేవా?' అని అడిగాను. అందుకు ఆయన నవ్వుకుంటూ 'కొన్ని సంవత్సరాల క్రితం వరకు ఈ గ్రామాలు జాతీయ జనాభా లెక్కల్లో కూడా లేవు. ఇక రోడ్లు, బస్సులు ఎలా ఉంటాయి?' అన్నాడు. 'ఎవరికైనా అనారోగ్యం వచ్చినా, పాములు వంటి విషపు జీవులు కుట్టినా ఏం చేస్తారు?' అని అడిగాను. 'ఆస్పత్రికి చేరుకోవాలంటే కనీసం పది కిలోమీటర్ల నడిచి, కిందికివెళితే, అక్కడ ఏదైనా వాహనం దొరుకుతుంది.

# చెమట పొక్కులా?



వేసవిలో చెమట పొక్కుల బెడద ఎక్కువగా ఉంటుంది. దీంతో చిరాగ్గా అనిపిస్తుంటుంది. వాటి నుంచి బయటపడి చర్మాన్ని సంరక్షించుకోవాలంటే ఇలా చేసి చూడండి. టీట్రీ ఆయిల్‌లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు అధికంగా ఉంటాయి. చెమట పొక్కులు విపరీతంగా వేధించినప్పుడు టీట్రీ ఆయిల్‌ని నీళ్లలో కలిపి అందులో దూదిని ముంచాలి. ఆ దూదిని కాసేపయ్యాక తీసుకుని చెమటపొక్కుల మీద తుడవాలి. చేతులతో నూనె రాయడం వల్ల ఇన్‌ఫెక్షన్ ఎక్కువ అవుతుంది. అలాకాకుండా దూదితో రాస్తే సమస్య త్వరగా తగ్గుతుంది. చెమట పొక్కులు వచ్చిన ప్రాంతంలో కలబంద గుజ్జును రాయాలి. దీనిలో యాస్ట్రింజెంట్ గుణాలు అధికం. చెమట పొక్కుల్నే కాదు.. కొన్నిరకాల ఇన్‌ఫెక్షన్లను ఆ గుణాలు దూరం చేస్తాయి. శరీరంలో వేడిని బయటకు పంపి చల్లదనాన్నిస్తుంది కలబంద. ఈ గుజ్జుకు పసుపు కలిపినా మరింత ప్రయోజనం ఉంటుంది.

ఈ సమస్యకు కోల్డ్ కంప్రెసర్ చికిత్స బాగా ఉపయోగపడుతుంది. నీటిని ట్రేలో నింపి డీప్‌ఫ్రిజ్‌లో ఉంచాలి. తరవాత తయారైన ఐసుముక్కల్ని మెత్తని వస్త్రంలోకి తీసుకుని.. చెమట పొక్కుల మీద నెమ్మదిగా నొక్కినట్లు చేయాలి. మూడు నాలుగు గంటలకోసారి ఇలా చేయడం వల్ల పొక్కులు త్వరగా తగ్గిపోతాయి. వాటివల్ల వచ్చే నొప్పి, మంటా కూడా అదుపులో ఉంటాయి.కొన్నిసార్లు పొక్కుల వల్ల మంట కూడా ఉంటుంది. ఇలాంటప్పుడు వెనిగర్ చక్కటి పరిష్కారం అందిస్తుంది. వైట్ వెనిగర్‌లో టిష్యూ కాగితాన్ని ముంచి చెమట పొక్కుల మీద పరవాలి. కాగితం నుంచి వెనిగర్‌ను చర్మం గ్రహించాక తీసేయాలి. ఇలా చేయడం వల్ల ఆ సమస్యలు తగ్గడమే కాదు.. ఎంతో హాయిగానూ అనిపిస్తుంది.కొన్నిసార్లు చెమట పొక్కులు నొప్పిగా అనిపి స్తాయి. అలాంటప్పుడు లావెండర్ నూనెలో ముంచిన దూదితో ఆ ప్రాంతంలో మర్దన చేస్తున్నట్లు రాయాలి. కాసేపయ్యాక చల్లటి నీళ్లతో కడిగేస్తే ఉపశమనం కలుగుతుంది. నొప్పి ఉండదు. కొందరికి బ్లాక్ టీ తాగే అలవాటు ఉంటుంది. అలాంటి వారు ఈ టీని కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి తీసి.. సమస్య ఉన్నచోట రాస్తే.. చెమట పొక్కుల బెడద తగ్గుతుంది. చర్మం మీద అందుకు సంబంధించిన ఇన్‌ఫెక్షన్లు ఉన్నా వెంటనే నశిస్తాయి.


# గాఢనిద్రకు ఘనాహారం



పిల్లలు అసలు నిద్రేపోవడం లేదనీ, తెల్లవార్లూ అదేపనిగా ఏడుస్తున్నారని చాలా మంది తలిదండ్రులు చెబుతుంటారు. అయినా, కారణం చెప్పి ఏడ్చే పెద్ద పిల్లలు వేరు. కానీ ఏ కారణం చెప్పకుండా ఎడతెరిపి లేకుండా ఏడ్చే పసిపిల్లలు నిజంగా చిరాకు పెట్టేస్తారు. కారణం తెలిస్తే ఏదో ఒకటి చేయవచ్చు, ఆ కారణమే తెలియకపోతే ఎవరైనా ఏం చేయగలరు? అయితే, బ్రిటన్ పరిశోధకులు ఈ సమస్యను అధిగమించడానికి అవసరమైన చిట్కా ఒకటి చెబుతున్నారు. పసిపిల్లల మీద జరిపిన ఒక అధ్యయనంలో ఏ పిల్లలకైతే, మూడు మాసాల వయసు నుంచే తల్లిపాలతో పాటు ఘనాహారం కూడా ఇస్తున్నారో, ఆ పిల్లలు హాయిగా నిద్రిస్తున్నారనీ. 6 మాసాల వయసు వచ్చేదాకా ఏ పిల్లలు కేవలం తల్లిపాల మీదే ఆధారపడుతున్నారో, వారు, తరుచూ మేలుకుంటూ ఏడుపు లంఘిస్తున్నారనీ వెల్లడయ్యింది. బ్రిటన్‌లో ప్రచురితమయ్యే .జర్నల్ 'జామా పీడియాట్రిక్స్' ఇటీవలి సంచికలో ఈ వివరాలు ప్రచురితమయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా పిల్లలకు 6 మాసాల దాకా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచిస్తోంది, అయితే, చాలా మంది తల్లులు తమ పిల్లలకు 5 మాసాల కన్నా ముందే ఘనాహారం పెడుతున్నారు. ఇలా చేయడం వల్ల రాత్రివేళ తరుచూ మేల్కోవడం బాగా తగ్గి, హాయిగా నిద్రపోతున్నారని చెబుతున్నారు. ఇంతకీ ఘనాహారం ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటీ అంటే, కేవలం తల్లిపాలకే పరిమితమైన పిల్లలకు వాళ్ల శరీరానికి అవసరమైన పోషకాలన్నీ వాటి ద్వారా లభించడం లేదనీ, ఆ కారణంగా వచ్చే అశక్తత, అసహనం వాళ్లు పూర్తి స్థాయి నిద్ర రాకపోవడానికి కారణమవుతున్నాయని వారు అందులో పేర్కొంటున్నారు. పైగా ఘనాహారం వల్ల కడుపు నిండుగా ఉండడం వల్ల వాళ్లకు కంటి నిండా నిద్ర పడుతోందని కూడా వాళ్లు చెబుతున్నారు. అందువల్ల తల్లిపాలతో పాటు పిల్లలకు కాసింత ఘనాహారం కూడా పెడితే సరి!

# అందరూ మహిళలే..

అమెరికా అంతరిక్ష పరిశోధనలకు కేంద్రం నాసా. చరిత్రలో ఎన్నడూ లేని అద్భుతాలను ఆవిష్కరిస్తున్నది. ప్రయోగాల్లోనే కాదు మహిళలకు అవకాశాల్లో, లింగసమానత్వంలో అద్భుతాలకు నాంది పలుకుతున్నది. నాసా ప్రత్యేక మిషన్ ద్వారా మహిళలు అంతరిక్షంలో, నాసా ప్రయోగ కేంద్రంలో తమదైన ముద్ర వేస్తున్నారు. రోదసిలోకి ఒంటరిగా వెళ్లడం, స్పేస్‌వాక్ చేయడం, అక్కడ ప్రయోగాలు చేయడం ఇదంతా ఒంటరిగానే జరుగుతుంది. అయితే ఇంతకు ముందు మహిళలు స్పేస్ వాక్ చేశారు కానీ పురుష వ్యోమగాముల బృందంలో ఉన్నారు. కానీ ఇటీవలే ప్రత్యేక శిక్షణ తర్వాత కేవలం మహిళా బృందాన్నే అంతరిక్షంలోకి పంపింది. వాటి పర్యవేక్షణ కూడా మహిళలకే అప్పగించింది. అట్లాగే నాసాలోని నాలుగు కీలక విభాగాల్లో మూడింటికి మహిళలనే బాస్‌లుగా నియమించింది. వారిలో నికోలా ఫాక్స్-హెలియోఫిజిక్స్ విభాగ డైరెక్టర్‌గా, సాండ్రా కౌఫ్పెన్-నాసా ఎర్త్ సైన్స్ విభాగ డైరెక్టర్‌గా, లోరీ గ్లేజ్-ప్లానెటరీ సైన్స్ డివిజన్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. నికోలా ఫాక్స్ ఇంగ్లాండ్‌లోని హట్చిన్ అనే చిన్న పట్టణంలో జన్మించారు. లండన్‌లోని ఇంపీరియల్ కాలేజీలో బీఎస్ ఫిజిక్స్‌లో గ్రాడ్యుయేషన్ చేశారు. సర్రెయ్ యూనివర్సిటీ టెలిమాటిక్స్ అండ్ శాటిలైట్ టెక్నాలజీలో ఎంఎస్ చేశారు. మళ్లీ ఎంపీరియల్ కాలేజీలో నుంచి స్పేస్ అండ్ అట్మాస్పియర్ ఫిజిక్స్‌లో పీహెచ్‌డీ చేశారు. తర్వాత నాసాలో స్పేస్ ?ఫ్లైట్ సెంటర్‌లో విధులు నిర్వహించారు. అక్కడ ఈమె పనితీరుకు ఎన్నో అవార్డులు వచ్చాయి. అక్కడ సుదీర్ఘ అనుభవం, అనేక ప్రయోగ విజయాల తర్వాత ఆ విభాగానికి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 2018 చివరి మాసం నుంచి ఆమె ఈ విధుల్లో ఉంది. అప్పటి నుంచి విజయవంతంగా ఈ విభాగాన్ని పర్యవేక్షిస్తున్నది. సాండ్రా కోస్టారికా దేశస్తురాలు. 25 ఏండ్ల క్రితం నాసాలో శాస్త్రవేత్తగా చేరారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అండ్ ఫిజిక్స్‌లో స్పెషలిస్టు. నాసాలో వివిధ ప్రాజెక్టులను ఈమె పర్యవేక్షించారు. కోస్టారికా దేశం నుంచి నాసాలో ఉన్న మొదటి మహిళ సాండ్రా. నాసా నిర్వహించే మార్స్ ప్రాజెక్టుల్లో కీలకంగా పని చేశారు. ఇంతకు ముందు ప్రాజెక్ట్ మిషన్ ఆఫ్ అట్మోస్ఫెరిక్ అండ్ ఎవొల్యూషన్ ఆఫ్ మార్స్‌కు డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేశారు. ఈ విభాగంలో అనూహ్య పనితనానికి ఎక్స్‌పెప్సివ్ అచీవ్‌మెంట్ మెడల్‌ను నాసా అందించింది. కాగా ఇటీవలే నాసా ఎర్త్ సైన్స్ విభాగానికి డైరెక్టర్‌గా నియమితులయ్యారు సాండ్రా. ఇంత పెద్ద విశ్వంలో మనం భూమిని ఏవిధంగా పర్యవేక్షిస్తున్నాం.. దానితో పాటు మానవ మనుగడకు అనుకూలంగా ఉండే భూమి వంటి ప్రదేశాలు ఏమున్నాయో చూడాలి. భూమిపై ఏర్పడే తుపాన్లు, హరికేన్లు, కాలుష్యం, అగ్నిప్రమాదం, ప్రజల ఆరోగ్యాన్ని అర్థం చేసుకోవాలి అని సాండ్రా అంటారు. లోరీ గ్లేజ్ టెక్సాస్‌కు చెందిన మహిళ. టెక్సాస్ యూనివర్సిటీ నుంచి ఎంఎస్‌లో ఫిజిక్స్ చదివారు. అనంతరం జెట్ చోదకశక్తి ల్యాబొరేటరీలో పనిచేశారు. ప్రాజెమీ రీసెర్చ్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహించారు. తర్వాత నాసాలో చేరారు. 2011-2013 వర్కూ నాసా ప్లానెటరీ సైన్స్ డివిజన్ సబ్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. 2013-2017 వరకూ సబ్‌కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహించారు. వివిధ ప్రాజెక్టుల్లో కీలకంగా పనిచేసిన తర్వాత ఇప్పుడు ప్లానెటరీ సైన్స్ డివిజన్‌కు డైరెక్టర్‌గా నియమితులయ్యారు. కేవలం ఈ ముగ్గురు మహిళలే కాదు.




# చిన్ననాటి ఫోటోల్లో మరింత క్యూట్ గా మీనాక్షి





అన అందం, అభినయంతో అందరి మనసుల్ని గెలుచుకుంటున్న హర్యానా భామ మీనాక్షి చౌదరి, ఈ ఏడాది ఆల్రెడీ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చి ఆ సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ ను అందుకుంది. ప్రస్తుతం మీనాక్షి పలు సినిమాలు, షాప్ ఓపెనింగ్స్ అంటూ క్షణం తీరిక లేకుండా చాలా బిజీ బిజీగా లైఫ్ లో ముందుకెళ్తుంది.ఇదిలా ఉంటే మీనాక్షి సోషల్ మీడియాలో తన బాల్యాన్ని గుర్తు తెచ్చుకుంటూ కొన్ని ఫోటోలను షేర్ చేసింది. మీనాక్షి తన తల్లి బర్త్ డే సందర్భంగా ఆ స్పెషల్ పోస్ట్ ను చేసింది. ఆ పోస్ట్ లో మీనాక్షి చిన్ననాటి ఫోటోల నుంచి ప్రస్తుతం వరకు అన్ని ఫోటోలు ఉన్నాయి. మీనాక్షి చిన్ననాటి ఫోటోల్లో ఎంతో క్యూట్ గా ఉందంటూ నెటిజన్లు ఆ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు. తన తల్లికి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్తూ మీనాక్షి ఆ పోస్ట్ చేసింది. ఫ్యామిలీ మొత్తానికి ప్రేమ పంచుతూ, తనకు ఇంత అందమైన జీవితాన్ని ఇచ్చినందుకు థ్యాంక్స్ చెప్తూ మీనాక్షి తల్లికి బర్త్ డే విషెస్ తెలిపింది. మీనాక్షి పోస్ట్ కు ఎంతోమంది రిప్లైలు ఇస్తూ తన తల్లికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆ పోస్ట్ కు లైకుల వర్షం కురిపిస్తున్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే మీనాక్షి ప్రస్తుతం అక్కినేని నాగచైతన్యతో కలిసి ఓ సినిమా చేస్తుంది. ఈ సినిమాకు విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులు కూడా మీనాక్షి దగ్గరకు వస్తున్నాయి. కానీ ఇంకా ఏవీ అధికారికంగా ప్రకటించలేదు.

# 2026 సంక్రాంతిని టార్గెట్ చేసిన బాలయ్య

నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను 'అఖండ'తో హ్యాట్రిక్ హిట్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 'సింహ'తో మొదలైన వీరి కాంబినేషన్ వరుస విజయాల్ని సొంతం చేసుకుంటూ సక్సెస్ ఫుల్‌గా కనసాగుతోంది. 2023లో భారీ డిజాస్టర్‌ని ఎదుర్కొన్న బోయపాటి మళ్లీ సక్సెస్ కోసం బాలయ్యే నమ్ముకున్నాడు. ప్రస్తుతం బాలకృష్ణతో బ్లాక్‌బస్టర్ మూవీ 'అఖండ'కు సీక్వెల్‌గా ఓ భారీ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. 'అఖండ తాండవం' పేరుతో రూపొందుతున్న ఈ మూవీని 14 ప్లస్‌రీల్స్ బ్యానర్‌పై గోపీచంద్ ఆచంట, రామ్ ఆచంట నిర్మిస్తున్నారు. కన్నీళ్లు తెప్పించేలా అషురెడ్డి వీడియో.. ప్రగ్యా జైస్వాల్, సంయుక్తమీనన్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. బాలయ్య డ్యుయెల్ రల్‌లో నటిస్తున్నారు. ఇందులోనూ అఘోరగా కనిపించి శివతాండవం చేయబోతున్నారట. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకున్న మేకర్స్ ఈ మూవీని సెప్టెంబర్ 25న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే ఆ డేట్ ని మాత్రం అఖండ 2' రిలీజ్ అయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. అనుకున్న సమయానికి వీఎఫ్ ఎక్స్ వర్క్ పూర్తి అయ్యే అవకాశం లేకపోవడంతో టీమ్ ఈ మూవీ రిలీజ్‌ని సెప్టెంబర్ 25 నుంచి వచ్చే ఏడాది సంక్రాంతికి పోస్ట్ పోన్ చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి.



ఈ సినిమా షూటింగ్ సమయంలో బాలయ్యకు బోయపాటికి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని ప్రచారం జరగడం, దానిక ఇపై టీమ్ క్లారిటీ ఇవ్వడం తెలిసిందే. తమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీపై భారీ అంచనాలున్నాయి. తమన్ నేపథ్య సంగీతం 'అఖండ'కు హైలైట్ కావడం, సినిమా విజయంలో భాగం కావడంతో పార్ట్ 2కు కూడా తమన్ కీలకంగా మారే అవకాశ ఉ ందని ఇన్ సైడ్ టాక్.




# మళ్లీ వార్తల్లో నిలిచిన రూ.1900 కోట్ల రొమాంటిక్ మూవీ

2023లో వచ్చిన అమెరికన్ రొమాంటిక్ కామెడీ మూవీ 'ఎనీ వన్ బట్ యు' వరల్డ్ బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.1900 కోట్ల వసూళ్లు నమోదు చేసింది. ఏడాది పాటు ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసిన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీలో సందడి చేస్తోంది. సాధారణంగా సినిమాలు ఒకే ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతూ ఉ ంటాయి. కానీ ఈ సినిమా మాత్రం అమెజాన్, జీ5, నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయింది. రెంటల్ విధానంలో ఈ సినిమాను ప్రేక్షకులకు అందుబాటులో ఉంచారు. ఇటీవలే నెట్‌ఫ్లిక్స్‌తో ఒప్పందం ముగియడంతో అందులో నుంచి సినిమాను తొలగించారు. నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగించిన వెంటనే సోనీ లివ్ ద్వారా ఈ సినిమా స్ట్రీమింగ్ మొదలు పెట్టారు. ఇన్ని రోజులు రెంటల్ విధానం ద్వారా మాత్రమే స్ట్రీమింగ్ అవుతూ వచ్చిన ఈ సినిమా ఎట్టకేలకు ఫ్రీగా అందుబాటులోకి వచ్చింది. సోనీ పిక్చర్స్ వారు ఈ సినిమాను విడుదల చేశారు. ఇప్పుడు సోనీ లివ్‌లో ఉచితంగా స్ట్రీమింగ్‌కు ఉంచారు. విడుదలైన ఏడాదిన్నర తర్వాత సినిమా ఓటీటీలో ఫ్రీగా చూసే అవకాశం దక్కడంతో పెద్ద ఎత్తున ప్రేక్షకులు ఇప్పుడు స్ట్రీమింగ్ చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా ఓ రేంజ్‌లో ఆధరణ దక్కించుకుంది. రొమాంటిక్ కామెడీ డ్రామాలకు ఎప్పుడూ మంచి స్పందన లభిస్తూ ఉంటుంది. ఈ సినిమాకు సైతం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ దక్కడంతో ఓటీటీలో ఉచితంగా అందుబాటులో ఉంచారు. నిరాశలో సమంత ఫ్యాన్స్ అమెజాన్ ప్రైమ్, జీ5 లో ఇప్పటికీ రెంటల్ విధానంలోనే ఈ సినిమా అందుబాటులో ఉంది. కనుక ఈ సినిమాను సోనీ లివ్‌లో ఉచితంగా చూసేందుకు ఇప్పుడు ప్రేక్షకులు ఎగబడుతున్నారు. అప్పట్లో దాదాపుగా రూ.1900 కోట్ల వసూళ్లు నమోదు చేసిన ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ ప్రారంభం అయిన తర్వాత రూ.100 కోట్లకు మించి రెంటల్ విధానం ద్వారా దక్కించుకుని ఉంటుందని టాక్. ప్రపంచ వ్యాప్తంగా సోనీ లివ్ ద్వారా ఎనీ వన్ బట్ యు సినిమాను చూస్తున్న వారి సంఖ్య భారీగా ఉంది. ఒక సినిమా థియేట్రికల్ రిలీజ్ అయ్యి ఏడాదిన్నర తర్వాత ఈ స్థాయిలో స్పందన దక్కించుకోవడం ఇదే ప్రథమం అంటూ పలువురు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




# శృతి అప్పుడే మొదలెట్టేసిందిగా!



సుమారు రెండేళ్ల పాటూ వెండితెరకు దూరంగా ఉన్న శృతి హాసన్ ఇప్పుడు తిరిగి కంబ్యాక్ ఇవ్వాలని చూస్తోంది. ఆమె అభిమానులు కూడా ఆమెకు వెల్‌కమ్ చెప్పేందుకు రెడీగా ఉన్నారు. 2023లో సలార్: పార్ట్1 సీజ్‌ఫైర్ లో ఆఖరిగా కనిపించిన శృతి హాసన్, ఇప్పుడు రెండేళ్ల తర్వాత కూలీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నటిస్తున్న కూలీ సినిమాలో శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వహిస్తున్నాడు. పాన్ ఇండియా ప్రాజెక్టుగా రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ను జరుపుకుంటుంది. అయితే కూలీ సినిమాకు విపరీతమైన బజ్ నెలకొంది. దానికి కారణం లేకపోలేదు. రజినీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ లాంటి భారీ తారాగణం కీలక పాత్రలు చేస్తుండగా శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తోంది. సత్యరాజ్ సపోర్టింగ్ రోల్ లో నటిస్తున్నారు. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ లో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలోనే కూలీపై విపరీతమైన అంచనాలున్నాయి. ఆగస్ట్ 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ కూడా చేశారు. ఇదిలా ఉంటే శృతి హాసన్ కూలీ సినిమాలో తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ ను చెప్తున్నట్టు సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. శృతి చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతుండగా, కూలీలో శృతి ఎలాంటి క్యారెక్టర్ లో కనిపిస్తుందో చూడ్డానికి ఆమె ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే కూలీలో శృతి క్యారెక్టర్ చాలా స్పెషల్ గా ఉ ండనుందని, కొంత కాలం పాటూ ఆ పాత్ర గుర్తుండిపోతుందని ఇప్పటికే చిత్ర యూనిట్ పలుసార్లు తెలిపింది. ఇప్పటికే తెలుగు, తమిళ, హిందీ భాషల్లో తనదైన ముద్ర వేసిన శృతి హాసన్ సినిమాలతో పాటూ సింగింగ్ పరంగా పలు ఇంటర్నేషనల్ ప్రాజెక్టుల్లో భాగమవుతూ అందులోనూ తన సత్తా చాటుతోంది.

# అందుకే హిట్3 చేశా

కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల్లో హీరోయిన్ గా నటించి మంచి పేరు తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి ప్రస్తుతం టాలీవుడ్ లోకి ఎంటరై ఇక్కడ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుంటోంది. హిట్3 సినిమాతో శ్రీనిధి తెలుగు ప్రేక్షకులకు పరిచయం కానుంది. నాని హీరోగా తెరకెక్కుతున్న హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో నాని సరసన శ్రీనిధి శెట్టి నటించింది. హిట్ యూనివర్స్ లో భాగంగా శైలేష్ కొలను ఇప్పటికే రెండు సినిమాలు తీసి ఆ రెండు సినిమాలతో మంచి హిట్స్ అందుకున్నాడు. ఇప్పుడు మూడో సినిమాను నాని హీరోగా చేస్తున్నాడు. ఆ సినిమాలో శ్రీనిధి శెట్టి నానికి జోడీగా కనిపించనుంది. భారీ అంచనాలతో తెరకెక్కిన ఈ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ నెలకొనగా హిట్3 మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్స్ లో భాగంగా శ్రీనిధి శెట్టి పలు ఇంటర్వ్యూల్లో పాల్గొని ఆసక్తికర విషయాలను వెల్లడిస్తోంది. ఈ సందర్భంగా అసలు తాను హిట్3 సినిమా చేయడానికి గల కారణాన్ని తెలిపింది. హిట్3 స్క్రిప్ట్ తన వద్దకు వెళ్లగానే అస్సలు ఏ మాత్రం ఆలోచించకుండా ఓకే చేశానని, నాని అంటే ఓ బ్రాండ్ అని, ఆయన సినిమాల్లో నటించే ఛాన్స్ వచ్చినప్పుడు ఎలాంటి అనుమానాలు పెట్టుకోకుండా వెంటనే ఒప్పుకోవాలని నానికి నెక్స్ట్ లెవెల్ ఎలివేషన్స్ ఇచ్చింది శ్రీనిధి. హిట్3లో శ్రీనిధి, నాని భార్య పాత్రలో కనిపించనుంది.

# అర్జీల పట్ల అధికారులు సత్వరమే స్పందించాలి

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప(విజయ సారథి):ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన స్పందించి.. నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజి ఆర్ఎస్) లో జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కార నివేదికలు పంపాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని...వీ.ఎన్. పల్లె మండలం ఊటుకురు గ్రామం నుండి ఎర్ర గోవిందుల లక్ష్మీ దేవి... జియన్ఎస్ఎస్ కుడి కాలువ నిర్మాణంలో భాగంగా భూమి కోల్పోయిన తమకు నష్టపరిహారం త్వరగా అందివ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వారిని అభ్యర్తించారు. బి. కోడూరు మండలం తిప్పారాజు పల్లె నుండి ఎస్. కేశవ తనకు డిఆర్డీఏ ద్వారా డ్రోన్ ఆపరేటింగ్ శిక్షణ ఇప్పించాలని కలెక్టర్ ను కోరారు.× ×వల్లూరు మండల కోట్లురు గ్రామానికి చెందిన ఎస్. గంగమ్మ.. తనకు గతంలో కేటాయించిన పక్క గృహం శిథిలావస్థలో ఉందని, ప్రభుత్వం కొత్త బిల్డింగ్ ను మంజూరు చేయాలని.. కలెక్టర్ ను అభ్యర్తించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు, వెంకటపతి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేయాలిజర్నలిస్ట్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ



కర్నూలు(విజయ సారథి): నగరంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేయాలనీ కోరుతూ కర్నూలు జర్నలిస్ట్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ బృందం ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారంకర్నూలు జర్నలిస్ట్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాను కలిసి వినతిపత్రం అందచేశారు.జర్నలిస్ట్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక జిల్లాలలో ప్రెస్ క్లబ్ లు ఉండడంతో ప్రజా సమస్యల పరిష్కారానికి సులభతరం అవుతుందని అన్నారు.అదేవిదంగా కర్నూలులో ప్రెస్ క్లబ్ లేకపోవడంతో ప్రజా సమస్యల పరిష్కారానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో కర్నూలు ప్రభుత్వ శాఖల్లో ప్రజలు పడుతున్న సమస్యలను ఎవరికి పిర్యాదు చేయాలో తెలియని స్థితిలో ప్రజలు ఉన్నారన్నారు.దీంతో ప్రజలకు,జర్నలిస్ట్ లకు నష్టం వాటిల్లుతుందన్నారు.కావున అధికారులు కర్నూలులో ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేయాలనీ విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే సమస్యపై పరిశీలన చేసి పరిష్కరించాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ తరపున పి.వెంకటేశ్వర్లు,భూపాల్,రమేష్,విశ్వనాథ్, శివ,వీ రేష్,శివయ్య,సుధాకర్,మురళి, రాజు,దేవరాజు,కర్నూలు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

### ఎం జి ఎం పాఠశాలలో చదువుతున్న క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి(విజయ సారథి):జాతీయస్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన రెజ్లింగ్, హాకీ టోర్నమెంట్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన తిరుపతి ఎం.జి. ఎం పాఠశాలలో చదువుతున్న టీ ప్రణీత ఏడవ తరగతి (రెజ్లింగ్), జ్యోతిర్మయి 8వ తరగతి (రెజ్లింగ్), మహాలక్ష్మి 8 వ తరగతి (హాకీ)చదువుతున్న విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో నిర్వహించే వివిధ టోర్నమెంట్ల నందు ఆడి ఇంకా మరిన్ని పథకాలు సాధించి తల్లి తండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ కేవిఎన్ కుమార్, పాఠశాల హెచ్ఎం ముని, శారద , పి టి ప్రసన్న కుమారి పాల్గొన్నారు.

# విద్యా బోధనతోనే సామాజిక చైతన్యం : ఎంఈఓ జయరాజు

కారేపల్లి, ఏప్రిల్ 21 : విద్యా బోధన ద్వారానే సామాజిక చైతన్యం తెలుస్తుందని ఎంఈఓ జయరాజు అన్నారు. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం రావోజీతండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఊడుగు సుధాకర్ రావు, అనిత దంపతులను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. పేరుపల్లి స్కూల్ కాంప్లెక్స్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సర్వీసు మొత్తంలో అత్యంత తక్కువ సెలవులు తీసుకున్న ఉపాధ్యాయుడిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి సుధాకర్ రావు అని కొనియాడారు. విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేసవిలో జర్నలిస్ట్ లు భద్రత పాటించాలి

## కె.వేణుగోపాల్,సెట్కూరు సిఈఓ.

కర్నూలు(విజయ సారథి):వేసవిలో జర్నలిస్ట్ లు భద్రత పాటించాలని సెట్కూరు సిఈఓ కె. వేణుగోపాల్ సూచించారు.సోమవారం నగరంలోని సమాచార శాఖ భవన్ లో రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి సెట్కూరు సిఈఓ కె. వేణుగోపాల్ హాజరై టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు వార్తల సేకరణ కోసం అనేక ప్రాంతాలకు ఎండలో ప్రయాణం సాగించాల్సి ఉందన్నారు. దీంతో జర్నలిస్ట్ లు వడదెబ్బకు గురై ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కావున జర్నలిస్ట్ లు వేసవిలో తగు జాగ్రత్తలు పాటిస్తూ,రక్షణ పొందాలని పేర్కొన్నారు.రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జర్నలిస్ట్ లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.సీనియర్ జర్నలిస్ట్ లు విజయ్ కుమార్,చంద్రశేఖర్ లు మాట్లాడుతూ వేసవిలో జర్నలిస్ట్ ల సంరక్షణ కోసం రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు టోపీలు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు విజయ్,చంద్రశేఖర్, పి.వెంకటేశ్వర్లు, భూపల్,రమేష్,సుధాకర్,మురళి,కర్నూలు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.



# ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సత్యసంధాన వేదిక జన్నావుల సురేంద్ర

చిత్తూరు(విజయ సారథి):ప్రజల హక్కుల కోసం పోరాడే వేదికల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, నిజంగా ప్రభావవంతంగా పనిచేసే సంస్థలు మాత్రం అరుదు. అలాంటి సంస్థల్లో అగ్రగామిగా నిలుస్తోంది ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్. ఈ సంస్థ ప్రభుత్వ ప్రభుత్వేతర అధికారులకు ఇబ్బందులు కలిగించకుండా, ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా తటస్థంగా పనిచేస్తోంది.ఆర్.టి.ఐ చట్టం ద్వారా సమాచారం పొందడం ద్వారా సామాన్య ప్రజానీకానికి స్వచ్ఛమైన పాలన గురించి అవగాహన పెంచే దిశగా ఈ సంస్థ నిరంతరం కృషి చేస్తోంది. ప్రజల హక్కులను సమర్థవంతంగా కాపాడటంలో, ప్రభుత్వ పాలనలో పారదర్శకత తీసుకురావడంలో ఈ సంస్థ పాత్ర ఎంతో గొప్పది.ఇది అధికారుల పనితీరుపై దాడి చేయడం కాదు, గానీ వారి విధుల్లో ఉండే లోపాలను పద్ధతిగా వెల్లడించి, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే ప్రయత్నం. ప్రభుత్వ శాఖలు, అధికారులు, మరియు ప్రజల మధ్య వారధిగా నిలబడి ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ పని చేస్తోంది.ఈ సంస్థ వెనుక ఉన్నదీ ఒక స్పష్టమైన లక్ష్యం సమాజానికి సమాన న్యాయం అందించాలి. ప్రతి పౌరునికి గౌరవం కలిగే విధంగా పాలన జరగాలి అనే ధ్యేయంతో ముందుకెళ్తోంది.పలు సంఘటనల్లో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఈ సంస్థ, వాటిని పరిష్కరించే దిశగా గవర్నమెంట్ యంత్రాంగాన్ని కార్యాచరణలోకి తేవడంలో విజయవంతమైంది. ఇది సంస్థ విశ్వసనీయతకు నిదర్శనం.పారదర్శకత, న్యాయం, సామాజిక బాధ్యత అనే విలువలతో ముందుకెళ్తున్న ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ఇంకా మరెన్నో జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఆశయంతో సాగుతోంది అని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జన్నావుల సురేంద్ర, అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



# బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుంది: తలసాని శ్రీనివాస్

బేగంపేట, ఏప్రిల్ 21: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27 వ తేదీన నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతదని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. హైదరాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సోమవారం నాడు తలసాని సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రజతోత్సవ సభకు సంబంధించిన అంశాలపై కార్యకర్తలు, నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. ప్రతి బస్తీ, కాలనీ నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి, ప్రజలకు అన్ని విధాలుగా అన్యాయం జరిగిందని తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. స్వరాష్ట్ర సాధనతోనే న్యాయం జరుగుతుందని గుర్తించిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ పుట్టిందని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. రాష్ట్రం కోసం కేసీఆర్ ప్రాణ త్యాగానికి సైతం సిద్ధపడిన విషయాన్ని గుర్తుచేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రాష్ట్ర అభివృద్ధి మళ్లీ మొదటికొచ్చిందని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తలసాని అన్నారు. ఈ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్, కేసీఆర్ శ్రీ రామరక్ష అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. పార్టీ పుట్టి 25 వసంతాలు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ నెల 27 వ తేదీన అన్ని డివిజన్లలో పార్టీ జెండాలను ఎగురవేసి పార్టీ పండుగను ఘనంగా నిర్వహించాలని చెప్పారు. వరంగల్ జిల్లాలో నిర్వహించే రజతోత్సవ సభకు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధమవుతున్నారని తెలిపారు.



# భారతీయుల పట్ల ఆయనకున్న ప్రేమ ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది.. పోప్ మృతికి ప్రధాని సంతాపం

క్యాథలిక్ మతపెద్ద పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూసిన విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం వాటికన్ సిటీలోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని వాటికన్ సిటీ అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో పోప్ మృతిపట్ల పలువురు ప్రపంచ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం పోప్ మృతి పట్లగ్ర్భాంతి వ్యక్తం చేశారు. పోప్ మరణ వార్త తీవ్ర బాధను కలిగించిందన్నారు. భారత ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.'పవిత్ర పోప్ ఫ్రాన్సిస్ మరణం తీవ్ర బాధ కలిగించింది. ఈ విషాద సమయంలో ప్రపంచ క్యాథలిక్ సమాజానికి నా హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాను. పోప్.. చిన్నప్పటి నుంచీ ఆయన ప్రభువైన క్రీస్తు ఆదర్శాలను సాకారం చేసుకోవడానికి తనను తాను అంకితం చేసుకున్నారు. పేదలు, అణగారిన వర్గాలకు ఎంతో శ్రద్ధగా సేవ చేశారు. ఆయనతో సమావేశమైన సందర్భాలను నేను ఎప్పటిగా ప్రేమతో గుర్తుంచుకుంటాను. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందాను. భారత ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది' అని ప్రధాని తన ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు గతంలో వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్‌ను కలిసిన సందర్భంగా దిగిన ఫొటోలను పంచుకున్నారు.అక్టోబర్ 2021లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటలీ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే.

# మృత్యు మార్గంగా మారిన హైవే

## అతి వేగమే కారణంగా ప్రమాదాలు

కర్నూలు,ఏప్రిల్21: కర్నూలు హైవే మృత్యుమార్గమైంది. హైవే ప్రమాదాలు జిల్లాలో మామూలయ్యాయి. ప్రమాదాలు జరిగినప్పుడు తప్ప మిగతా సమయాల్లో అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. హైవేపై వేగం నియంత్రణ నిబంధనలు పాటించక పోవడమే దీనికి కారణం. దీంతో భద్రత లేమి స్పష్టంగా కనిపిస్తోంది. అంతులేని వేగంతో వాహనాలు దూసుకెళ్లి రోడ్డు పైన నెత్తురు చిందుతున్నాయి. రహదారి నిబంధనలేవీ అమలు కావడం లేదు. ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. తరచూ ఎక్కడో ఒక చోట ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. ఘటన జరిగినప్పుడు తప్ప మళ్లీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది. వెల్దుర్తి, డోన్, ప్యాపిలి ప్రాంతాల్లోని హైవేలో ఉన్న రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లుగా మారిపోయాయి. జిల్లాలో 85 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్-44 ఉంది. కర్నూలు నుంచి వెల్దుర్తి, డోన్, ప్యాపిలి మీదుగా పోదొడ్డి వరకు జిల్లా హైవే రహదారి ఉంది. ఈ ప్రాంతాల్లోని రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లయ్యాయి. డోన్ పరిధిలో ఆరు హైవే కూడళ్లు ప్రమాదాల నిలయాలయ్యాయి. హైవేపై అతివేగంగా వాహనాలు దూసుకొస్తున్నాయి. ప్రమాద కారణం ఇదే. నిబంధనల ప్రకారం హైవేపై వాహనాల వేగం 80 కిలోమీటర్లు మించరాదు. అయితే ఈ నిబంధనను వాహనాల డ్రైవర్లు అసలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, వాహనాలు మితిమీరిన వేగంతో వస్తున్నాయి. హైవేపై వేగనియంత్రణ చేయాల్సిన ఎంవీఐ అధికారులు, హైవే అధికారులు మొద్దునిద్ర వీడటం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై వాహనాల వేగాన్ని నియంత్రించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవలసివస్తోంది. హైవే అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. హైవేపై పాటించాల్సిన నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. హైవే మలుపుల వద్ద ప్రమాద సూచికబోర్డులు అసలు కనిపించడం లేదు. మలుపుల వద్ద వేగనియంత్రణ బోర్డులు అడ్రస్ లేవు. వీటికి తోడు హైవే జంక్షన్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు కూడా లేకపోవడంతో.. వాహనాలు వేగంగా దూసుకొస్తున్నాయి. అదే విధంగా హైవే జంక్షన్‌ల వద్ద తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రిళ్లు హైవే జంక్షన్‌ల వద్ద లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే హడావిడి చేసి ఆ తర్వాత వదిలేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

# దాస్యభక్తికి నిలువెత్తు నిదర్శనం!

## (ఆధ్యాత్మికచింతన )

తిరుమల,ఏప్రిల్21: భక్తితత్పరులు అయినవారు నవవిధ భక్తిమార్గాల ద్వారా దైవాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తుంటారు. ఈ భక్తి విధానాల్లో దాస్యభక్తికి నిలువెత్తు నిదర్శనం హనుమంతుడు. అనంత శక్తులు తనలో దాగి ఉన్నా.. రామబంటుగా ఒదిగి ఉండటమే దాసాంజనేయుడికి ఇష్టం. ఆ పరమభక్తుడు పిల్లల దేవుడు, పెద్దల దేవుడు, అందరి దేవుడు. నమ్మిన దైవంపై పరిపూర్ణమైన అంకితభావం కలిగి ఉండాలి. నిరంతరం స్వామి సేవలో తరిస్తూ ఇది తప్ప మరేదీ తనకు అవసరం లేదని ఆంజనేయుడు ప్రార్థించేవాడు. భవబంధచ్ఛిదే తస్మై స్పృహయామి న ముక్తయే భవాన్ ప్రభురహం దాస ఇతి యత విలుప్యతే'ఓ ప్రభూ! ఈ భవబంధాల నుంచి నన్ను విముక్తుడిని చేయదలిచితే చేయి. మోక్షాన్ని ప్రసాదించాలనుకుంటే, ప్రసాదించు. కానీ, నేను మాత్రం ఇవేవీ కోరుకోను. మీపై నా దాస్య భావనను మరిపించేదేదీ నాకు అవసరం లేదు' అని వినయంగా వేడుకుంటాడు హనుమ.పురాణాలను అనుసరించి హనుమ చిరంజీవి. నిరంతరం రామనామాన్ని జపిస్తుంటాడు. అంతేకాదు, ఎక్కడైనా రామనామం వినిపిస్తే చాలు.. అక్కడికి వెళ్లిపోతాడు. ఆనందబాష్పాలు నిండిన కండ్లతో, చేతులు జోడించి అక్కడే ఉంటాడు. రామకథా గానం చేస్తున్న భక్తుల సేవా సంకల్పాన్ని పవనసుతుడు మరింత బలపరుస్తాడని శాస్త్రాలు చెబుతున్నాయి.సురోవసురో వాప్యథ వానరో నరఃసర్వాత్మనా యః సుకృతజ్ఞముత్తమమ్‌భజేత రామం మనుజాకృతిం హరిం య ఉత్తరాన నయత్కోసలాన్దివమితి (భాగవతం)'సురులు గానీ, అసురులు గానీ, నరులు గానీ, వానరులు గానీ, మానవమాత్రునిగా ఈ లోకంలో అవతరించిన దేవాదిదేవుడైన ఆ శ్రీరామచంద్ర ప్రభువును ఆరాధించాలి. భక్తుడు ఆచరించే తృణమాత్రపు సేవనైనా ప్రేమతో స్వీకరించే ఆ స్వామిని సేవించడానికి కఠోర తపస్సులు ఆచరించ అవసరం లేదు. భగవంతుడు ప్రీతి చెందితే, తన భక్తుడికి సార్థకత చేకూరినట్టే. రామచంద్రుడు అయోధ్య వాసులందరికీ తన స్వధామాన్ని (వైకుంఠాన్ని) అనుగ్రహించాడు' అని పలికిన హనుమంతుడి మాటలు రామభక్తులకు కొండంత బలాన్నిస్తాయి.

# అమెరికా ఉపాధ్యక్షుడి రాకపై వ్యతిరేకత

## రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసనలు

ఏలూరు,ఏప్రిల్21: అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటన వేళ.. ఆయన పర్యటనకు వ్యతిరేకంగా రైతులు ఆందోళనలు నిర్వహించారు.. ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటనను వ్యతిరేకిస్తూ వాన్స్ గో బ్యాక్.. భారతదేశం అమ్మకానికి లేదు అనే నినాదంతో అఖిల భారత కిసాన్ సభ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు.. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లిలో పాల కేంద్రం వద్ద రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమెరికా పాలు వద్దు.. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలతో వ్యవసాయ రంగాన్ని నాశనం చేయవద్దు అంటూ నినాదాలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు తలొగ్గి, వ్యవసాయ ఉత్పత్తులతో సహా అమెరికా ఉత్పత్తులకు సంబంధించిన సుంకాలు, సుంకంయేతర అడ్డంకులను తగ్గించే ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారన్నారని రైతులు మండి పడ్డారు.. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పాడి రైతులకు మరణ శాసనం కానున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సుంకాలు మరియు మార్కెట్ పరిమితులు తొలగిస్తే భారతదేశానికి అమెరికా పాడి ఉత్పత్తులు మన దేశానికి దిగుమతి అయ్యి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. అమెరికా నుండి చౌ-కై-న పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్ మొదలైన వాటిని భారతదేశంలోకి డంప్ చేయడానికి, మన మార్కెట్‌ను ముంచెత్తడానికి జరుగుతున్న వాణిజ్య చర్చలు మన వ్యవసాయరంగాన్ని దెబ్బతీయడమేనని విమర్శించారు. ఇది రైతులు కష్టపడి పండించిన పంటల ధరల పతనానికి దారి తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలు ట్రంప్ సుంకాలను దృఢంగా తిప్పికొట్టి తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఏకతాటిపైకి వచ్చినప్పటికీ, మన కేంద్ర ప్రభుత్వం లొంగిపోయి అమెరికాకు ఊడిగం చేస్తోందన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మన దేశ పర్యటన బహుళజాతి కంపెనీలకు భారీ లాభాలు కట్టబెట్టి, మన దేశ రైతాంగ ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు.

## నందిగామ శ్రీ చైతన్య విద్యార్థులకు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య ప్రశంసలు.



ఎన్టీఆర్ జిల్లా/నందిగామ (విజయంసారథి, ప్రతినిధి సిరివెళ్ల నాగరాజు):నందిగామ పట్టణం కాకాని నగర్ నందు నందిగామ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు .ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిమ కనబర్చడంతో వారిని తంగిరాల సౌమ్య గారు వారి కార్యాలయంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యంతో కలసి ప్రశంసించారు .ఇందుకు గాను జాతీయ స్థాయిలో గ్రాండ్ బహుమతి లాప్టాప్ (1) మొదటి బహుమతి ట్యాబు(1), మూడవ బహుమతి స్మార్ట్ వాచ్(3) నాలుగోవ బహుమతి స్కూల్ బ్యాగ్ (5)ఐదవ బహుమతి మరియు కన్సోలేషన్(57) బహుమతులు గెలుచుకున్నారు .వీరికి బహుమతులు ప్రధానం చేస్తూ శ్రీ చైతన్య మేనేజ్మెంట్ విద్యార్థులను శారీరక,మానిసిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో అభివృద్ధి చేసే దిశగా ఎంతగానో కృషి చేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

### ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

రాప్తాడు(విజయ సారథి): మండల పరిధిలోని ప్రసన్నాయనపల్లి గ్రామం వద్దనున్న ఆర్.జె.సి కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరియు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తిప్పే నాయక్, మల్లికార్జున, రామ్మోహన్, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ కేశవ నాయుడు, ప్రసన్నాయనపల్లి గ్రామ సర్పంచ్ శశికళ వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల అధికారులు, తదితరులు.

## డిఎస్సీ వయోపరిమితిపెంచాలి: రామకృష్ణ

అమరావతి,ఏప్రిల్21: మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ లేఖ రాశారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయటం హర్షణీయమని లేఖలో పేర్కొన్నారు. 2018 తదుపరి ఇప్పుడు మెగా డీఎస్సీ విడుదల చేయటంతో అభ్యర్థులు వయోపరిమితి గురించి ఆందోళన చెందుతున్నారని.. మెగా డీఎస్సీలో అభ్యర్థుల వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచుతూ తగు చర్యలు చేపట్టాలని కోరారు. మెగా డీఎస్సీ పక్రియను వేగంగా నిర్వహించాలన్నారు.

# మాది రైతు ప్రభుత్వం.. రైతు అనుకూల ప్రభుత్వం..

నంద్యాల(విజయ సారథి): సోమవారం నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్లలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2024 ? 25 కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో సన్న, చిన్నకారు రైతులకు రాయితీపై వ్యక్తిగత వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.గత ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేస్తే నేడు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత వ్యవసాయానికి ఇస్తోంది రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటదనే ఆలోచనతో వారికి చేదోడు వాదోడు ఉ ండేందుకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను సబ్సిడీకి అందిస్తున్నాం.చంద్రబాబుగారి నాయకత్వంలో వ్యవసాయ పంటల ఉత్పాదకత పెంచాలనే ఆలోచనతో మా ప్రభుత్వం పనిచేస్తోంది.గత ప్రభుత్వంలో అన్నదాతలకు జరిగిన అన్యాయం మళ్లీ పునరావృతం కాకూడదనే ఆలోచనతో మా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.2014 ? 19 మధ్య ప్రత్యేకంగా రాష్ట్రంలో భూసార పరీక్షలు చేస్తే గత ప్రభుత్వంలో ఎక్కడా భూసార పరీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించింది.రైతుల పంట మార్పిడి అంశాన్ని పట్టించుకోకుండా ఒకే పంటను మూస ధోరణిలో వేయడం వల్ల నష్టాల పాలవుతున్నారు.మన పంట భూములను పరిశీలించిన అనంతరం శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తే రైతే రాజు అవుతాడు.వ్యవసాయాధికారులు సూచనలు ఖచ్చితంగా పాటించాలని రైతులకు విన్నవించిన మంత్రి.గత ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క రోజు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు ఇచ్చిన దాఖలా ఎక్కడా లేదు.వీలైనంత తక్కువ ధరకే ఆయా పరికరాలు రైతులకు సబ్సిడీపై అందిస్తున్నాం.వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలకు డిమాండ్ ఆధారంగా భవిష్యత్తులో మరింత ఎక్కువ మంది రైతులకు అందజేస్తాం.అవసరమైతే గౌరవ వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుతో మాట్లాడి నియోజకవర్గంలో రైతులకు అవసరాల మేరకు యాంత్రీకరణ పరికరాలు అందించే ప్రయత్నం చేస్తాము.గతంలో వెనుకబడిన ప్రాంతంగా ఉ న్న అనంతపురం జిల్లా హర్టికల్చర్ ద్వారా నేడు జీఎస్డీపీలో ముందు వరుసలోకి వస్తున్న పరిస్థితి.మన ప్రాంతంలో కూడా హార్టికల్చర్ ఎక్కువగా ఇప్పుడిప్పుడే వస్తోంది.హార్టికల్చర్ లో పంట రావడానికి సమయం ఎక్కువ తీసుకుంటుది కానీ తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం వస్తోంది భూమి కూడా సారవంతంగా మారుతోంది.జొన్నలు గిట్టుబాటు ధర రావడం లేదని స్థానికంగా రైతుల మా దృష్టికి తీసుకొస్తే, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎంను కలిసి విన్నవించడంతో నేడు గిట్టుబాటు ధరకే జొన్న కొనుగోలు చేస్తున్న పరిస్థితి వచ్చింది,మాది రైతుల ప్రభుత్వం రైతు

### రైతుల సంక్షేమం కోసం ఏదైనా చేయడానికి మా కూటమి ప్రభుత్వం సిద్ధం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం.? గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పూర్తిగా పక్కదోవ పట్టించింది..? నేడు కేంద్రం నుంచి పోలవరంకు నిధులు తిరిగి తీసుకొచ్చి, తద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది..? దాదాపు రూ. లక్ష కోట్ల అంచనా వ్యయంతో పోలవరం ? బనకచర్ల అనుసంధానంకు చంద్రబాబు ప్రణాళికలు రచిస్తోన్నారు..? కేంద్రం సాయంతో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే, మన ప్రాంతమంతా అభివృద్ధిమయంగా మారుతుంది..? ఖచ్చితంగా ప్రతీ రైతు ఈ ? పంట నమోదు చేసుకోవాలని సూచించిన మంత్రి? ఈ ? పంటలో నమోదు చేసుకోకపోతే, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది..?నేడు రైతులు కూలీలు దొరక్క ఇబ్బంది పడుతున్న తరుణంలో డ్రోన్స్ ను వ్యవసాయ రంగంలో వినియోగిస్తున్నారు? డ్రోన్స్ మా శాఖ పరిధిలోకి వస్తుంది.. స్థానికంగా వ్యవసాయంలో డ్రోన్స్ వినియోగం పెంచేందుకు అవసరమైతే సబ్సిడీ ద్వారా వాటిని ఇచ్చేందుకు అవకాశాలను పరిశీలిస్తాం..? డ్రోన్స్ ను వ్యవసాయంలో వినియోగించుకోవడం ద్వారా రైతులు అనేక విధంగా లబ్ధి పొందవచ్చు? కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

# డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫ్రెండ్ కార్యక్రమం

### అసిస్టెంట్ కమిషనర్ ,వెంకట దాస్

### స్వయం సహాయక సంఘాలకు యోగ్యమైన సూత్రాలు

నంద్యాల(విజయ సారథి): పట్టణం మున్సిపాలిటీ పరిధిలో, మెక్మా కార్యాలయం నందు 21 ఏప్రిల్ న, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో, సొసైటీ ఫర్ రూరల్ ఎకో డెవలప్డ్ వారి ఆధ్వర్యంలో, అన్ క్లైమేడ్ డిపాజిట్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్, సిటీ మిషన్ మేనేజర్ శోభశ్రీ , సంస్థ ప్రోగ్రాం మేనేజర్ భగీరథ , కేడీసీసీ ఫైనాన్స్ లిటరసీ కౌన్సిలర్ బసవరాజు ,ఏపీవో బీ వి భాస్కర్ రెడ్డి ,సూపర్వైజర్ ఎస్ శ్రీనివాసులు ,మరియు రిసోర్స్ పర్సన్స్ కొమ్ముపాలెం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ , ఖాతాదారులు డిపాజిటర్స్ నామినీల విషయంలో జాగ్రత్తలు వహించాలని, జాయింట్ అకౌంటు నామినీల పేర్లు విషయంలో, ప్రత్యేకమైన దృష్టి కేంద్రీకరించాలని, ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నలుగురు నామినీలను పెట్టుకోవచ్చని, పర్సంటేజ్ కూడా నిర్ణయించుకోవచ్చని, లేదా నెంబర్ వన్ ,నెంబర్ టు, నామినీల్లని సీరియల్ కూడా కేటాయించుకోవచ్చని, వీటి విషయంలో ఖాతా వ్రాయుట ప్రత్యేకమైన దృష్టితో చూడాలని గుర్తు చేశారు . శోభ శ్రీ మాట్లాడుతూ, ఆర్పీలు గ్రూపులు ఏర్పాటు చేయడంతో పాటు, ఖాతా బుక్కులు రాయడంలోని, లోన్లు ఇప్పించడంలోని, లోన్లు కట్టించడంలోని ,కౌన్సిలింగ్ చేస్తూ ఆర్థిక సౌలభ్యాన్ని పెంచడం కొరకు పాటుపడాలని గుర్తు చేశారు. రిసోర్స్ పర్సన్స్ కొమ్ముపాలెం శ్రీనివాస్ ,వెంకటేష్ మాట్లాడుతూ ,స్వయం సహాయక సంఘాలలో, అన్ని ఆర్థిక, అర్థికేతర లావాదేవీలు, పారదర్శకంగా ఉన్నప్పుడు. సభ్యులలో నమ్మకం, విశ్వాసం, ధైర్యం పెరుగుతుంది. ఖాతా పుస్తకాలు, సభ్యుల నమోదు చిట్టా ,మినిట్ బుక్ ,హాజరు పట్టి, నగదు ఖాతా మొదలగు వి. నిర్వహిస్తూ, లావాదేవీలు సక్రమంగా నమోదు చేయవలెను. ఖాతా ప్రయోజనాలు, సంఘం తీసుకున్న నిర్ణయాలు ఖాతా వ్రాయడం వల్ల ,సంఘం యొక్క ఆర్థిక స్థితి( సభ్యులు చేసిన పొదుపు, రుణాలు, హాజరు, సంఘం యొక్క నిధి, తిరిగి చెల్లింపు శాతం మొదలైన విషయాలు )అంచనా వేయవచ్చు. సభ్యులలో సఖ్యత, నమ్మకం పెరుగుతుంది .సంఘం యొక్క ఆర్థిక స్థితి మెరుగయ్, సమస్థ అభివృద్ధి చెందుతుంది .సంఘం, వారి పనితీరు పర్యవేక్షించవచ్చు. బుక్ కీపింగ్ బాగున్నచో ,బయటి నిధులు( బ్యాంక్ , ఇతర సంస్థల నుండి రుణాలు) సులభంగా పొందవచ్చు .చక్కని బుక్ కీపింగ్ వల్ల ,ఆర్థిక లావాదీవీలలో పారదర్శకత పెరిగి సంఘం పటిష్టం ,సుస్థిరం కావడానికి దోహదమవుతుంది. ప్రజాసంస్థలలో సంఘం యొక్క గుర్తింపు పెరుగుతుంది . బుక్ కీపింగ్ ద్వారా, సంఘం యొక్క పనితీరు అంచనా వేయవచ్చు. సభ్యుల అవసరాల ప్రాధాన్యత ఆధారంగా ఈ రుణాలు ఈయవచ్చు .ఉమ్మడి నిధి నిర్వహణ చేయడం వల్ల సభ్యుల పరస్పర ఆర్థిక అవసరాల నెరవేరడమేగాక,




ఆర్థిక నిర్వహణలో, వారు నైపుణ్యం సంపాదిస్తారు. సభ్యులకు రుణం కల్పించిన అనుభవంతో, వడ్డీ రేట్లు నిర్ణయించటం, రుణ కాల పరిమితులు నిర్ణయించటం, రుణాలు వసూలు మొదలైన విషయాలలో పరిజ్ఞానం మెరుగవుతుంది. రుణం యొక్క వినియోగం, రుణం మొత్తం. వడ్డీ రేట్, తిరిగి చెల్లించే కాలక్రమం మొదలగున్నవి సభ్యులు నిర్ణయిస్తారు. సకాలంలో తిరిగి చెల్లింపులు ,రుణాలు ఇవ్వడం, తీసుకోవడం ముఖ్యంగా, నమ్మకం మీద, వ్యక్తి యొక్క ఆర్థిక స్తోమత మీద ఆధారపడి ఉంటుంది. వాయిదాలు సకాలంలో తిరిగి చెల్లించడం ,ఋణ గ్రహీత బాధ్యత, వాయిదాలు ఆలస్యంగా చెల్లించవలన ఎక్కువ వడ్డీ చెల్లించవలసి వస్తుంది .ఇంతేకాక పరపతి చరిత్ర దిగజారి ,పరపతి మూల్యాంకం( క్రెడిట్ స్కోర్) తగ్గడం కారణంగా ,భవిష్యత్తులో రుణం పొందడం కష్టమవుతుంది. క్రిడీట్ స్కోర్ అనగా, పరపతి సమాచార సంస్థలు, గణాంకాల ద్వారా ఒక వ్యక్తి ఆర్థిక స్తోమత లెక్కించగా వచ్చిన సంఖ్య. దీని ఆధారంగా, బ్యాంకులు ,ఒక వ్యక్తి రుణం తిరిగి చెల్లించగలడా,.. లేడా అంచనా వేస్తారు .క్రెడిట్ స్కోర్ ,పరపతి చరిత్ర మీద ఆధారపడి ఉంటుంది. ఈ సంఖ్య 300 నుండి 900 మధ్య ఉంటుంది .సంఖ్య ఎంత హెచ్చుగా ఉంటే, వారి ఆర్థిక స్తోమత అంత చక్కగా ఉన్నట్లు భావించబడుతుంది. గ్రూప్ ద్వారా అన్క్లెమ్బ్ డిపాజిట్స్, పొదుగులపైన, ఖాతాల పైన, ఇన్సూరెన్స్ పైన, చర్చ తో ముగించారు.

# హెపటైటిస్ బి, సి వైరస్ పై అవగాహన పొంది చికిత్సలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




నంద్యాల(విజయ సారథి):హెపటైటిస్ బి, సి వైరస్ పై ప్రతి ఒక్కరూ అవగాహన పొంది నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకొని అందుకు తగ్గ నివారణ వ్యాక్సిన్లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను సూచిస్తూ ప్రజల్లో విస్తృత అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజల నుండి వినతులు స్వీకరించిన అనంతరం హెపటైటిస్ బి, సి వైరస్ పై మైక్రోబయాలజీ విభాగాధిపతి డా. శ్రీనివాస్ తో జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డా. శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని 2022లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా అభివృద్ధి చేసారన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి వచ్చే ప్రజలకు విస్తృత సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా హెపటైటిస్ బి, సి వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా అధికారులు ప్రజలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉచితంగా చేస్తున్న హెపటైటిస్ బి, సి వైరస్ పరీక్షలను చేయించుకో ని....పాజిటివ్ గా నిర్ధారణ అయితే ఉచితంగా వైద్య సేవలు పొంద డంతో పాటు ప్రజల్లో హెపటైటిస్ బి, సీ వైరస్ పై విస్తృత అవగాహన తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రతి రోజూ హెపటైటిస్ బి, సి వైరస్ పరీక్షలు నిర్వహించే ఏకైక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నంద్యాల జిల్లా కేంద్రంలో మాత్రమే ఉందన్నారు. మండల, గ్రామ స్థాయిలో సిహెచ్సి, ఏరియా ఆసుపత్రుల్లో కూడా హెపటైటిస్ పరీక్షలు నిర్వహిస్తారన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అందజేసే ఇతర వైద్య సేవలను కూడా ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా 254 మిలియన్స్ జనాభా హెపటైటిస్ వైరస్ వల్ల ఇబ్బందులు గురవుతున్నారని అందులో భారత్ రెండవ స్థానంలో ఉందన్నారు. హెపటైటిస్ వైరస్ వ్యాప్తి నివారణ కోసం 2018 లో నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్ ను అమలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు హెపటైటిస్ బి కేసులు 1.90 శాతం, హెపటైటిస్ సి 0.17 శాతం మేరకు నమోదు అవ్వడం జరిగిందన్నారు. వైరస్ ను నిర్ధారణ చేయడానికి ర్యాపిడ్, ఎలిసా, వైరల్ లోడ్ టెస్టుల ద్వారా నిర్ధారణ చేసుకోవచ్చు అన్నారు. హెపటైటిస్ వైరస్ నివారణ కోసం నాలుగు డోసులు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. హెపటైటిస్ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ రావని ఇతర రుగ్మతలతో బాధపడుతున్న వారు ఎవ్వరైనా హెపటైటిస్ పరీక్ష చేసుకొని పాజిటివ్ గా నిర్ధారణ అయితే వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. హెపటైటిస్ వైరస్ లు లాలాజలం, ఇతరులకు వాటిని ఇంజెక్షన్లు ఇంకొకరికి వాడడం, బ్లేడు తదితర వాటి ద్వారా వ్యాప్తి చెందుతున్నారు. ఇతర జబ్బుల మాదిరిగా హెపటైటిస్ వైరస్ వ్యాధి లక్షణాలు బహిర్గతం కావని ఇతర పరీక్షలు చేసుకున్నప్పుడు మాత్రమే బయటపడే అవకాశం ఉ ంటుందన్నారు. ఇంట్లో ఒకరికి హెపటైటిస్ వైరస్ నిర్ధారణ అయితే ఇంట్లో అందరూ పరీక్షలు చేసుకొని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం పోస్టర్స్, బ్యానర్స్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా.,ఎస్ వెంకటేశ్వర్.

తిరుపతి(విజయ సారథి):ఏప్రిల్ నెల 25 వ తేదీన జరుగనున్న ప్రపంచ మలేరియా దినోత్సవం పోస్టర్స్, బ్యానర్స్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ తో కలిసి ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచ మలేరియా దినోత్సవం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు అని అన్నారు. మలేరియా వ్యాధి నిర్మూలన, ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహనా కలిపించడం ఈ దినోత్సవ ముఖ్యోద్దేశ్యం అని తెలిపారు. ప్రజలంతా మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. దోమలు వ్యాపి చెందకుండా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్, డా,ఆనంద మూర్తి, వైద్యాధికారి డా,అభిజ్ఞ,శ్రీ బాబూ నెహ్రూ రెడ్డి హెచ్యిఓ, మరియు సబ్ యూనిట్ అధికారులు, మలేరియా ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ సైఫుల్లా కుమారుడు కేఎం జఖీవుల్లా మృతి బాధాకరం

### రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్.సవిత

అనంతపురం(విజయ సారథి):మాజీ ఎంపీ సైఫుల్లా కుమారుడు కేఎం జఖీవుల్లా మృతి బాధాకరమని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్.సవిత పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో అంబేద్కర్ ఫ్లైఓవర్ పక్కన ఉన్న మాజీ రాజ్యసభ సభ్యులు కేఎం సైఫుల్లా ఇంటివద్ద ఆయన కుమారుడు కేఎం జఖీవుల్లా గుండెపోటుతో మృతి చెందగా, మృతదేహానికి మంత్రి ఎస్.సవిత, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తదితరులు నివాళులు అర్పించారు. కేఎం సైఫుల్లాను మంత్రి, ఎమ్మెల్యేలు ఓదార్చి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ జఖీవుల్లా గుండెపోటుతో మృతిచెందడం తీరని లోటన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని ఆయన అనంతపురం నుంచి పెనుకొండ బాబయ్య స్వామి దర్గాకు పాదయాత్ర చేశారని గుర్తు చేసుకున్నారు. జఖీవుల్లా మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చాలా బాధపడ్డారన్నారు. వారి కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ఎంపీ సైఫుల్లా కుమారుడు, మిత్రుడు కేఎం జఖీవుల్లా నిన్నటిరోజున చనిపోవడం తీరని లోటన్నారు. ఆయన ఎంతో కష్టపడి పని చేసే వ్యక్తి అని, ఆయన మృతి బాధాకరమన్నారు. జక్కీవుల్లా చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. జఖీవుల్లా దేహానికి నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, తదితరులు ఉన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com